సోమవారం 2 నవంబరు 2026

https://www.telugudesam.org

చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



కూటమి శ్రేణులు సంయమనం పాటించాలి

పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి

ముఖ్యనేతలతో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

- వివరాలు 4 లో..

ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు



నర్సీపట్నం పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ విజయ్

- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
- ఓటుహక్కు వినియోగించుకున్న పుర ప్రజలు
- స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిన బ్యాలెట్ బాక్సులు
- రేపే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన
- నేడు మూడు చోట్ల నాలుగు కేంద్రాలలో రీ పోలింగ్
- పూర్తి వివరాలు వచ్చాక పోలింగ్ శాతం వెల్లడిస్తాం
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి అనిల్‌చంద్ర పునేఠా



గాజువాకలో ఓటు వేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో 92 పట్టణ స్థానిక సంస్థలకు ఆదివారం జరిగిన ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో వచ్చి స్వేచ్ఛగా ఓటు వేశారు. వృద్ధులు, దివ్యాంగులు ఉత్సాహంగా వచ్చి ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఉత్తరాంధ్రలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు కుటుంబసమేతంగా వచ్చి ఓటు వేశారు. విశాఖ, విజయనగరం, అనకాపల్లి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఓటర్ల చైతన్యం కనిపించింది. అనకాపల్లి, మన్యం జిల్లా పరిధిలో కొన్నిచోట్ల ఓటింగ్ శాతం అధికంగా నమోదైంది. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, మార్కాపురం జిల్లాల్లో అన్నిచోట్లా పురపోరు ప్రశాంతంగా సాగింది. రాయలసీమలో పలుచోట్ల చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకోవడంతో అనంతపురం, కర్నూలు జిల్లాలో కాసేపు గందరగోళం నెలకొంది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 55వ డివిజన్‌లో ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని పొడిగించింది. బ్యాలెట్ పేపర్‌పై గుర్తులు

మిగతా 4 లో..



విజయవాడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా

నేడు మూడు చోట్ల రీపోలింగ్

జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నివేదిక ఆధారంగా మూడు చోట్ల... (నాలుగు పోలింగ్ కేంద్రాల్లో) సోమవారం రీపోలింగ్ నిర్వహించా లని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా ఆదేశించారు. పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ పరిధి 23 వార్డులోని రెండు పోలింగ్ బూత్‌లు, ప్రకాశం జిల్లా చీమకుర్తిలోని 14 వార్డులోని ఒక బూత్, అనంతపురం నగరపాలక సంస్థ 30వ డివిజన్‌లోని పోలింగ్ కేంద్రంలో రీ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ నాలుగు కేంద్రాల్లో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థల్లో ఈనెల 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

విద్యార్థిని సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

- సొంత కూతురిలా కాపాడే బాధ్యత తీసుకుంటా
- మరో 48 గంటలు కీలకం... అందరం ప్రార్థిద్దాం
- విద్యార్థుల రక్షణే మా మొదటి ప్రాధాన్యం
- దాడులు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న
- బాలికను పరామర్శించిన మంత్రి నారా లోకేష్


3



అనంతపురం జిల్లా రాప్తాడులో ఉన్మాది దాడి ఘటనలో తీవ్రంగా గాయపడి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను ఆదివారం మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. వైద్యులను అడిగి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. తర్వాత కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాలిక ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. వచ్చే 48 గంటలు చాలా కీలకం. సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని చిరునవ్వులు చిందించాలని ప్రార్థించారు. సొంత కూతురిలా భావించి అండగా ఉంటానని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.

మురసు తుఫాన్ ముప్పు

- ముందస్తు సహాయక చర్యలకు సన్నద్ధం
- యంత్రాంగానికి సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉన్నతాధికారులతో ముందస్తు కార్యాచరణపై సమీక్ష
- నేటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకుంటున్నట్లు వెల్లడి



రాష్ట్రానికి మురసు తుఫాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలని అధికారయంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుఫాన్ హెచ్చరికల సూచనలతో ఆదివారం ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. సోమవారం నాటి తన ఢిల్లీ పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు.

2

ప్రస్తుతం వాయుగుండం సోమవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం ఉందని, నవంబరు 3వ తేదీ ఉదయం బాపట్ల సమీపంలో తీవ్ర తుఫాన్‌గా తీరం దాటొచ్చని అధికారులు తెలిపారు. తుఫాన్ ప్రభావంపై ప్రతి నాలుగు గంటలకు ఒకసారి బులెటిన్ విడుదల చేయాలని సీఎం ఆదేశించారు.



ప్రజాప్రభుత్వంలో పారదర్శకంగా

స్థానిక ఎన్నికలు

- ప్రజాస్వామ్యం గురించి జగన్‌రెడ్డి నీతులు చెబుతున్నారు
- నాడు ఏకగ్రీవాలు ఎలా చేశారో అందరూ ప్రశ్నించాలి
- ఎన్నికల కోడ్ ఉండగా ర్యాలీ ఏ విధంగా నిర్వహిస్తారు?
- ప్రజలపై వారే దాడి చేసి మాపై దుష్ప్రచారం చేస్తున్నారు
- ప్రజాస్వామ్య వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది
- బెంగళూరులో మీడియా సమావేశంలో మంత్రి లోకేష్

2

పులివెందులలో జగన్నాటకం బట్టబయలు

- రిలీవింగ్ ఏజెంట్లను తీసుకొచ్చి
- ఆర్వో ఆఫీసు ముందు ధర్నా సిగ్గుచేటు
- ఓటు హక్కు వినియోగించుకోలేని జగన్..
- ఎన్నికల్లో పోటీకి కూడా అనర్హుడు
- వైసీపీ ఎన్నికల అక్రమాలపై
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు




7

తుఫాన్ సహాయక చర్యలకు సన్నద్ధం

- యంత్రాంగానికి సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉన్నతాధికారులతో ముందస్తు కార్యాచరణపై సమీక్ష
- నేటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకుంటున్నట్లు వెల్లడి





అమరావతి(చైతన్యరథం): రాష్ట్రానికి మరో తుఫాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలని అధికార యం త్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్రంపై తుఫాన్ ప్రభావం, వర్షాలు, గాలుల తీవ్రత, జలాశయాల నిర్వహణ అంశాలతో పాటు వివిధ శాఖలు చేపట్టాల్సిన ముందస్తు కార్యాచరణపై సమీక్షించారు. తుఫాన్ సహాయక చర్యలపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తుఫాను ముప్పు నెలకొనడంతో సోమవారం నాటి తన ఢిల్లీ పర్యటనను కూడా రద్దు చేసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయు గుండంగా, అనంతరం తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నవంబరు 2 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉందని, నవంబరు 3వ తేదీ ఉదయం బాపట్ల సమీపంలో తీవ్ర తుఫానుగా తీరం దాటొచ్చని తెలిపారు.

తీరం దాటే సమయంలో గంటకు 100–110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. తుఫాన్ కారణంగా నవంబరు 2న దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు... అలాగే నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. అత్యంత భారీవర్షాల అంచనా ఉన్న 20 మండలాల్లో ఏలూరు జిల్లాలో 9, కృష్ణా జిల్లాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్ల జిల్లాలో ఒకటి ఉన్నాయన్నారు. నవంబరు 3న జిల్లాల వారీగా అంచనా వేసిన సగటు వర్షపాతం వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఏలూరు జిల్లాలో సుమా రు 179 మిల్లీమీటర్లు, కృష్ణా జిల్లాలో 163 మి.మీ., ఎన్టీఆర్ జిల్లాలో 161 మి.మీ., పశ్చిమ గోదావరి జిల్లాలో 147 మి.మీ., గుంటూరు జిల్లాలో 119 మి.మీ., బాపట్ల జిల్లాలో 104 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

ప్రతి 4 గంటలకు తుఫాను పరిస్థితిపై బులెటిన్

తుఫాను ప్రభావంపై ప్రతి నాలుగు గంటలకు ఒకసారి బులెటి న్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టెలికాం నెట్‌వర్క్ సంస్థలు ముందస్తు చర్యలు తీసుకుని మొబైల్ సిగ్నల్ సమస్యలు తలెత్త కుండా చూడాలని సూచించారు. తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సంస్థల ను ముందుగానే అప్రమత్తం చేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అర్నబ్ తుఫాను సమయంలో నెట్‌వర్క్ సంస్థలు మరింత ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇదే సమయంలో అర్నబ్ తుఫాను వల్ల జరిగిన నష్టం, సహాయక చర్యల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై ముఖ్యమంత్రి అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈ రోజు రాత్రికి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

బుడమేరు సహా పలు చోట్ల వరద ముప్పు

భారీవర్షాల నేపథ్యంలో బుడమేరు దగ్గర నవంబరు 3న సుమారు 32,500 క్యూసెక్కుల ప్రవాహం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా తదితర జలాశయాల్లో కూడా భారీ వరద వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు.తుఫాన్ ప్రభావంతో బలమైన గాలులు వీచడం వల్ల 12జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిస్థితిని ఎదు ర్కొనేందుకు అవసరమైన మానవవనరులు, పరికరా లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి అవసరమైన సిబ్బందిని,సామగ్రిని ముందుగానే ప్రభావిత ప్రాంతా లకు తరలించి అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ స్తంభాలు పడిపోయిన సందర్భాల్లో ఎన్ని గంటల్లో పునరుద్ధరణ చేపట్టగలుగుతాం, ఎప్పటి లోగా విద్యుత్ సరఫరా అందించ గలుగుతామనే విషయంపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని సూచించారు. ఈ సమాచారాన్ని ప్రజలకు కూడా తెలియజేసే పరిస్థితి ఉండాలని తెలిపారు.

ప్రజాప్రభుత్వంలో పారదర్శకంగా స్థానిక ఎన్నికలు

- ప్రజాస్వామ్యం గురించి జగన్‌రెడ్డి నీతులు చెబుతున్నారు
- పులివెందులలో ఉద్దేశపూర్వకంగానే సమస్య సృష్టించారు
- నాడు ఏకగ్రీవాలు ఎలా చేశారో అందరూ ప్రశ్నించాలి
- ఎన్నికల కోడ్ ఉండగా ర్యాలీ ఏ విధంగా నిర్వహిస్తారు?
- ప్రజలపై వారే దాడి చేసి మాపై దుష్ప్రచారం చేస్తున్నారు
- ప్రజాస్వామ్య వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది
- బెంగళూరులో మీడియా సమావేశంలో మంత్రి లోకేష్



బెంగళూరు(చైతన్యరథం): ప్రజాప్రభుత్వ పాలనలో పారదర్శ కంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన అనంతరం స్థానిక ఎన్నికలపై మంత్రి స్పందించారు. పులివెందులలో ఏకగ్రీవం జరిగాయని వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పులివెందులలోని ప్రతి వార్డు ఏకగ్రీవం చేశారు. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి నీతులు చెబుతున్నారు. గత ఎన్నికల్లో పులివెందులలో ఏ విధంగా ఏకగ్రీవం చేశారని అందరూ ప్రశ్నించాలి. ఇవాళ ప్రజాప్రభుత్వ పాలనలో పారదర్శకంగా స్థానిక ఎన్నికలను నిర్వహించడం జరుగుతోంది. ఎన్నికల్లో అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు పోలీస్ సెక్యూరిటీని కల్పించడం జరిగింది. పులివెందులలో నామినేషన్ వేసేందుకు ఎవరూ అడ్డుపడలేదు. నామినేషన్ వేశారు. పులివెందులలో శాంతిభద్రతల సమస్యను సృష్టించారు. గత రాత్రి వాహనాలను తగులబెట్టారు. నిందను మాపై వేశారు. ప్రజలపై వారే దాడి చేసి మాపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల మాకు విశ్వాసం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతు న్నా యి. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు ఎన్నికలు జరుగు తున్నాయి. పులివెందులలోనే ఎందుకు సమస్యలు వస్తున్నాయి? ఇందుకు జగన్‌రెడ్డి వైఖరే కారణమని పేర్కొన్నారు. పులి వెందులలో జగన్‌రెడ్డి శాంతిభద్రతల సమస్యను సృష్టించారు. ఇప్పుడు తామే బాధితులం అని చెప్పుకుంటున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయని తెలుసు. జగన్‌రెడ్డి మాత్రం బెంగళూరులో ఉంటారు. ఆదివారం మధ్యాహ్నం అక్కడి నుంచి వచ్చి సమస్య లు సృష్టించారు. అనంతరం హెలికాప్టర్‌లో తిరిగి వెళ్లిపోయా రు. జాతీయ మీడియాను పిలిచి శాంతిభద్రతల సమస్య అంటూ నిందలు వేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో పులివెం దుల ఎందుకు ఏకగ్రీవం అయిందో ప్రజలకు జగన్‌రెడ్డి సమా ధానం చెప్పాలి. గత ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేశారు. ఇప్పుడు మేం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తున్నాం. పులివెందులలో కూడా ప్రజలు వచ్చి ఓట్లు వేశారు. జగన్‌రెడ్డి వచ్చి సమస్యలు సృష్టిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉండగా ర్యాలీ ఏ విధంగా నిర్వహిస్తారు? విశాఖతో సహా కడప పట్టణంలో ఎన్నికలు జరిగాయి. ఒక్క సమస్య కూడా ఉత్పన్నం కాలేదు. సమస్యలకు జగన్‌రెడ్డి ఒక్కడే కారణమని చెప్పారు.

బాలికను సొంత కూతురిలా చూసుకుంటా

- ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది
- మరో 48 గంటలు కీలకం... సురక్షితంగా రావాలని ప్రార్థిద్దాం
- విద్యార్థుల రక్షణే మా మొదటి ప్రాధాన్యం
- దాడులు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు
- నిందితుడిపై న్యాయబద్ధంగా కఠిన చర్యలు తీసుకుంటాం
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన మంత్రి నారా లోకేష్





బెంగళూరు(చైతన్యరథం): అనంతపురం జిల్లా రాప్తాడులో ఉన్మాది దాడి ఘటనలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను సొంత కూతురిలా భావించి అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం బెంగళూరు ఓల్డ్ హాల్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని మణిపాల్ ఆసుపత్రికి వచ్చిన లోకేష్.. అమానుష దాడి ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించా రు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. రాప్తాడులో ఉన్మాది ఘట నలో గాయపడిన బాలికకు అనంతపురంలో చికిత్స చేసిన అనం తరం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి తరలించేలా చూశాం. ఇక్కడి వైద్యులు సుమారు 12 గంటల పాటు శ్రమించి బాలికకు అనేక శస్త్రచికిత్సలు చేశారు. అనంతరం ఐసీయూకి తరలించారని తెలిపారు. బాలిక ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. వచ్చే 48 గంటలు చాలా కీలకం. రాష్ట్ర ప్రజలందరూ బాలిక ఆరోగ్యం గురించి ప్రార్థించాలి. బాలిక చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకుం టుంది. అన్నివిధాలా అండగా నిలబడుతుంది. జరిగిన ఘటనతో పాఠశాలలో విద్యార్థులు భయాందోళనలో ఉన్నారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందిస్తున్నాం. ఇది ఒక్క రోజులో జరిగేది కాదు. వచ్చే ఏడాది పాటు మానిటరింగ్ చేస్తామని చెప్పారు.

కార్మికుడి ముసుగులో వచ్చి ఘాతుకం

పాఠశాలలో మొదటి పీరియడ్ ప్రారంభమైన వెంటనే గేట్లు మూసివేస్తాం. సదరు పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణం జరు గుతుండటంతో కార్మికుడి ముసుగులో వచ్చి సదరు యువకుడు దారుణానికి పాల్పడ్డాడు. దాడి ఘటనను చాలా సీరియస్‌గా తీసు కుంటున్నాం. మరోసారి ప్రభుత్వ పరంగానే కాకుండా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను, స్థానిక శాసనసభ్యురాలిగా పరిటాల సునీత అండగా ఉంటామని ధైర్యం చెప్పాను. బాలిక ఆరోగ్య పరిస్థితిపై వచ్చే 48 గంటలు మేం నిరంతరం పర్యవేక్షిస్తాం. ఇక్కడి వైద్యులు అద్భుతంగా స్పందించారు. వైద్యులతో పాటు పోలీసులను కూడా అభినందిస్తున్నాను. గ్రీన్ ఛానల్ ఇవ్వాలని కోరిన వెంటనే తక్షణ మే స్పందించి తగిన ఏర్పాట్లు చేశారు. బాలికను సురక్షితంగా తరలించారు. ఇలాంటి ట్రామా కేసును ఇక్కడి వైద్యులు ఎప్పుడూ చూడలేదు. 12 గంటల పాటు నిరంతరం శ్రమించారు. వచ్చే 48 గంటలు చాలా కీలకం. బాలిక సురక్షితంగా ఇంటికి రావాలని అందరం ప్రార్థిద్దామని పిలుపునిచ్చారు.

విజయవంతంగా శస్త్రచికిత్సలు

అంతకుముందు బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి వచ్చిన లోకేష్.. బాలికకు అందుతున్న చికిత్సపై ఆసుపత్రి వైద్యులతో సుదీర్ఘంగా చర్చించారు. విద్యార్థినికి అవసరమైన శస్త్రచికిత్సలను ఇప్పటికే విజయవంతంగా పూర్తిచేశామని, బాలిక ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. బాలిక ఆరోగ్య పరిస్థితికి వచ్చే 48 గంటలు చాలా కీలకమని వివరించారు. బాలిక ప్రాణాలు కాపాడేందుకు మణిపాల్ ఆసుపత్రి వైద్యులు చేస్తున్న కృషికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు వెళ్లి బాలికను చూశారు. బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, బండారు శ్రావణి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

బాలిక సురక్షితంగా ఇంటికి రావాలని ప్రార్థిద్దాం

బాలిక కుటుంబసభ్యులను కూడా కలిశాను. ప్రభుత్వం అండ గా ఉంటుందని హామీ ఇచ్చాను. ఏ అవసరం వచ్చినా సంప్రదిం చాలని చెప్పాను.










చైతన్యరథం

కూటమి శ్రేణులు సంయమనం పాటించాలి

- పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నడూ లేని స్ఫూర్తి
- ముఖ్యనేతలతో టెలీ కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల నిబంధనలను పాటిస్తూనే పోలింగ్ శాతం పెరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు కూటమి శ్రేణులను కోరారు. స్థానిక ఎన్నికలు జరుగుతున్న తీరు.. పోలింగ్ సరళిపై ముఖ్యనేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నా యి. గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇంతటి స్ఫూర్తి కన్పించలేదు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు ఓట్లు వేసేం దుకు బారులు తీరి ఓటుహక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా చూడాలని సూచించారు. కొంతమంది వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోవచ్చు. అలాంటి వారిని పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా సమన్వయం చేసుకోవాలి. ఎన్నికల నిబంధనలను పాటి స్తూనే పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే ఎన్నికల అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రత్యర్థులు రెచ్చగొట్టేలా కుట్ర కోణంలో వ్యవహరిస్తారు... కూటమి శ్రేణులు సంయమనం పాటించాలని సూచించారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులకు సిబ్బందిని పంపండి

- తమిళనాడు, కర్ణాటక సీఎంలకు చంద్రబాబు ఫోన్

అమరావతి(చైతన్యరథం): మురసు తుఫాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలపై దృష్టి సారించారు. మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో భారీ ఎత్తున విద్యుత్ స్తంభాలు నేలకొరిగే ప్రమాదం ఉందనే సూచనలను దృష్టిలో పెట్టుకుని పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటున్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు విజయ్, డీకే శివకుమార్‌లతో ఆదివారం సీఎం చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. తుఫాను నేపథ్యంలో విద్యుత్ వ్యవస్థల పునరుద్ధరణ పనులకు అవసరమైన సిబ్బంది ని, యంత్రాలను పంపాలని రెండు రాష్ట్రాల సీఎంలను కోరారు. దీనిపై ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పం దించారు.

ఏపీకి అవసరమైన మేరకు సహకరిస్తామని తెలిపా రు. ఈ మేరకు ఏపీ అధికారులు ఇరు రాష్ట్రాలకు చెందిన శాఖాధికారులను సంప్రదిస్తారని సీఎం చంద్రబాబు వారితో చెప్పారు. అర్నబ్ తుఫాను వల్ల దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్దరించే పనుల నిమిత్తం ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన సిబ్బంది క్షేత్రస్థాయిలో విధుల్లో ఉన్నారు. మరో వైపు అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనుల ను ముగించుకున్న పలువురు విద్యుత్ శాఖ సిబ్బందిని ముందు జాగ్రత్తగా మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉంచింది.

ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికలు



మచిలీపట్నం 32వ డివిజన్‌లో ఓటు వేసిన మంత్రి కొల్లు రవీంద్ర

(మొదటి పేజీ తరువాయి)

తారుమారు కావడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ఓటు వేసేందుకు రెండున్నర గంటల అదనపు సమయం ఇచ్చారు. పిఠాపురంలో ఒక వార్డులో స్వల్ప వివాదం చోటుచేసుకుంది.

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎస్ఈసీ

వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించామని ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా చెప్పుకొచ్చారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని ఘటనలు జరిగినట్లు జిల్లా కలెక్టర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. పోలింగ్ పూర్తయిన అనంతరం అందే ప్రిసైడింగ్ ఆఫీసర్ (పీవో) నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి వాస్తవాలు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లాల నుంచి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 48.03శాతం పోలింగ్ నమోదైనట్లు కమిషనర్ వెల్లడించారు. పూర్తి వివరాలు అందిన అనంతరం సోమవారం నాటికి కచ్చితమైన పోలింగ్ శాతాన్ని వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా విజయవాడలో పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 20 జిల్లాల్లో 41 ఘటనలు చోటు చేసుకున్నాయని, వాటికి సంబంధిం చిన వివరాలను సేకరిస్తున్నామని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ప్రతి ఘటనలోనూ వాస్తవ పరిస్థితులను నిర్ధారించి నిందితులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపేందుకు చర్యలు

- రాప్తాడు ఘటన నేపథ్యంలో కౌన్సెలింగ్
- 20 మందితో ప్రత్యేక బృందం ఏర్పాటు
- విద్యార్థుల ఇళ్లకు వెళ్లి మానసిక ధైర్యం,
- భద్రతపై భరోసా కల్పించేలా లోకేష్ చర్యలు



అమరావతి(చైతన్యరథం): అనంతపురం జిల్లా రాప్తాడు ఘట న నేపథ్యంలో విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళనలను తొల గించి వారిలో మానసిక స్థైర్యం నింపేందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఘటనతో మానసిక ఆవేద నకు గురైన విద్యార్థులకు అండగా నిలిచేందుకు 20 మంది మానసిక ఆరోగ్య కౌన్సెలర్లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఘటన జరిగిన పదో తరగతి 'ఏ' సెక్షన్‌కు చెందిన 32 మంది విద్యార్థుల ఇళ్లకు కౌన్సెలర్లు స్వయంగా వెళ్లి వారితో పాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. అదేవిధంగా 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థినుల ఇళ్లను సందర్శించి అవసరమైన కౌన్సెలింగ్ అందించనున్నారు. ఘటన తాలూకు భయాందోళనల నుంచి విద్యార్థులు బయటపడి తిరిగి ఆత్మ విశ్వాసంతో పాఠశాలకు హాజరయ్యేలా కౌన్సెలర్లు మానసిక ధైర్యాన్ని కల్పిస్తున్నారు. విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా చదువుపై దృష్టి సారించేలా అవసరమైన సహాయాన్ని కొన సాగించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది.







చైతన్యరథం

పాలకొల్లులో వైసీపీకి మరో భారీ షాక్

- వడ్డిలంకలో దళిత, బీసీలకు చెందిన 25 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా
- పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించిన మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం వడ్డిలంక గ్రామానికి చెదిన 20 దళిత కుటుంబాలు, మరో 5 బీసీ కుటుంబాలకు చెందిన వారు వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దానం నాగార్జున, వాలంటీర్లు చిల్లే రాజేంద్రప్రసాద్, కారిపల్లి దుర్గాశ్రీనివాస్, చింత భూలక్ష్మిరాజశేఖర్, తరపట్ల ప్రసాద్ వైసీపీకి మాకుమ్మడిగా రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఆయన ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్న తీరు తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన దళిత వర్గీయులు తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దళితుల పక్షపాతిగా తాను నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.160 కోట్లతో పాలకొల్లు నియోజక వర్గంలోని వివిధ దళితవాడల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్టు గుర్తు చేశారు. పాలకొల్లులో రూ.3.50 కోట్లతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కల్యాణ మండపాన్ని అత్యంత సుందరం గా నిర్మించిన ఘనత గత టీడీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు.

అయితే వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ కల్యాణ మండపం కనీస నిర్వహణ పనుల కోసం కూడా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని విమర్శించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కల్యాణ మండపాన్ని ఉచితంగా వినియోగించుకునేలా అన్ని మౌలిక సౌకర్యాలతో మరింత సుందరంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించు కున్న వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఎస్సీలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు.

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తాను చేపట్టిన తొలి కార్యక్రమాల్లో భాగంగా ఆర్యపేట దళిత గ్రామంలో అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు స్లాబ్ నిర్మాణ పనుల్లో స్వయంగా శ్రమదానం చేసినట్టు మంత్రి రామానాయుడు తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎండకు, వానకు తడుస్తూ ఉన్న అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు రక్షణగా స్లాబ్ నిర్మాణాలు చేపడుతున్నామని, పనులను దశలవారీగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ యలమంచిలి మండల నాయకుడు కడలి గోపాలరావు, అడ్డాల శ్రీనివాస్, జక్కంపూడి వెంకటరావు, శీలం రామకృష్ణ, రేఖపల్లి వెంకట రామారావు, గంట వెంకటేశ్వరరావు, తరపట్ల రవి నాయకత్వం వహించారు.

'మురసు' తుఫాను నేపథ్యంలో

అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులకు హోం శాఖ మంత్రి అనిత ఆదేశం



అమరావతి (చైతన్యరథం): మురసు తుపాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్షించారు. వరుస తుఫానుల నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మురసు తుఫాను ప్రభావంతో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సోమ, మంగళవారాలల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. అర్నబ్ తుఫాను సమయంలో సమర్థవంతంగా పనిచేసిన విధంగానే మురసు తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సంసిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

ప్రభావిత జిల్లాల వారీగా 24 గంటల పాటు పనిచేసే అత్యవసర కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి నిరంతరం పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందస్తుగా ప్రభావిత జిల్లాల్లో సిద్ధంగా ఉంచాలని సూచించారు. లోతట్టు, ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలతో పాటు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండే వారిని గుర్తించి తక్షణం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని, ప్రజలు అధికారిక హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోతే వెంటనే తొలగించేందుకు ప్రత్యేక కంట్రోల్ టీమ్‌లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను మనమిత్ర వాట్సాప్ నెంబరు 9552300009 ద్వారా వెంటనే తెలియజేయాలని హోం మంత్రి సూచించారు. అత్యవసర సహాయం, సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థకు చెందిన 112, 1070, 18004250101 నెంబర్లను సంప్రదించాలని కోరారు. తుఫాను ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్తలు, సహాయక చర్యలు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అనిత అధికారులకు స్పష్టం చేశారు.

ప్రశాంత వాతావరణంలో పోలింగ్

ఫిర్యాదులపై తక్షణ చర్యలు

- విజయవాడ 55వ వార్డులో పోలింగ్ గడువు రెండున్నర గంటలు పొడిగింపు
- 12 జిల్లాల కలెక్టర్లతో సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనరు అనిల్ చంద్ర పునేఠా
- ఫిర్యాదులపై విచారణ... ఆధారాలుంటే ఎఫ్ఐఆర్‌లు, నిందితుల అరెస్టు



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మెజారిటీ ప్రాంతాల్లో ప్రశాంతంగా జరిగిందని రాష్ట్ర ఎన్నికల కమిషనరు అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. ఎస్ఈసీ కార్యాలయంలో కార్య దర్శి డాక్టర్ ఎ.మల్లిఖార్జున, ఐజీ రాజ కుమారిలతో కలిసి ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ మాట్లా డుతూ... ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, డీఐజీలు, ఎన్నికల పరిశీలకులతో ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు వెల్ల డించారు.రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధుల నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు, వినతులు అందా యని తెలిపారు.ఆయా ఫిర్యాదులపై ఎప్పటి కప్పుడు పోలీస్ శాఖ, కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

12 జిల్లాల కలెక్టర్లతో సమీక్ష

పోలింగ్ సరళి, ఫిర్యాదులు, హింసాత్మక ఘటనలపై నంద్యాల, కడప, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు,అనంతపురం,కర్నూలు,అన్నమయ్య , శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లతో సుమారు 45నిమిషాలపాటు మాట్లాడినట్లు కమిషనర్ తెలిపారు. మెజారిటీ జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్లు నివేదించా రని,కొన్నిజిల్లాల్లో స్వల్పస్థాయిలో ఫిర్యాదులు అందినట్లు వివరించారని చెప్పారు. కొన్ని జిల్లాల్లో ఎలాంటి ఫిర్యాదులు, హింసాత్మక ఘటనలు నమోదుకాలేదని స్పష్టం చేశారు.

విజయవాడలోని 55వ వార్డులో సాంకే తిక, ఇతరకారణాలతో సుమారు రెండున్నర గంటల ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో, ఓటర్లకు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించేందు కు పోలింగ్ సమయాన్ని సాయంత్రం 5 నుంచి 7.30 గంటల వరకు పొడిగించిన ట్టు పునేఠా తెలిపారు. జిల్లా కలెక్టర్ చేసిన అభ్యర్థనను పరిశీలించి, ఎన్నికల కమిషన్ కు ఉన్న అధికారాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైన కారణంగా ఓటర్లు నష్టపోకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఈ వెసులుబాటు కల్పించినట్లు వివరించారు.

ఫిర్యాదులపై నివేదికల ఆధారంగా చర్యలు

పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని ఘటనలు జరిగినట్లు కలెక్టర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని కమిషనర్ తెలిపారు.పోలింగ్ పూర్తయిన అనంతరం అందే ప్రిసైడింగ్ ఆఫీసర్ (పీవో) నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి, ఫిర్యాదుల్లో వాస్తవాలు ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

3 గంటల వరకు 48.03 శాతం పోలింగ్ నమోదు

మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లాల నుంచి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 48.03 శాతం పోలింగ్ నమోదై నట్టు కమిషనరు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిన అనంతరం సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామ గ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకున్నారన్నా రు. పోలింగ్ స్టేషన్ వారీగా నమోదైన ఓట్ల వివరాలను పరిశీలించి, మొత్తం ఓటింగ్ శాతాన్ని లెక్కిస్తారని చెప్పారు. ప్రస్తుతం అందిన సమాచారం ప్రాథమిక అంచనా మాత్రమేనని, రిసెప్షన్ కేంద్రాల నుంచి పూర్తి వివరాలు అందిన అనంతరం సోమ వారం నాటికి కచ్చితమైన పోలింగ్ శాతాన్ని వెల్లడిస్తామని పేర్కొన్నారు.

ఐజీ రాజకుమారి మాట్లాడుతూ... ఆదివారం జరిగిన పోలింగ్ సందర్భంగా సుమారు 40 ఘటనలు నమోదయ్యాయని, 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ ఘటనలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని నేరపూరిత అంశాలు న్నట్టు గుర్తించిన కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఫిర్యాదులను స్వీకరించి వాటిపై విచారణ చేపట్టామని, తదుపరి దర్యాప్తులో నిందితులను గుర్తించి అరెస్టులు కూడా చేసినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ప్రతి ఘటనను నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పులివెందుల పులినని చెప్పుకునే జగన్

ఓటు వేయకుండా పిరికిపందలా పారిపోయారు

- ఓటమి భయంతోనే వైసీపీ అరాచక రాజకీయాలు
- ప్రజల స్వేచ్ఛను అడ్డుకునే ప్రయత్నాలు
- ఇన్నాళ్లూ భయంతో పాలించిన పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటేస్తుంటే జగన్‌కు వణుకు మొదలైంది
- రాళ్ల దాడులు, విధ్వంసంతో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోలేరు
- జగన్ రాజకీయ నాటకాలకు కాలం చెల్లింది
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావ (చైతన్యరథం): పులివెందుల పులినని గొప్పలు చెప్పుకునే గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఓటు వేయకుండా వెనుదిరగడం ఆయన రాజకీయ పిరికితనానికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో చోటుచేసుకున్న పరిణామాలపై స్పందించిన మంత్రి... ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి కనీసం తన ఓటు హక్కును వినియోగించుకోకుండా రాజకీయ నాటకాలకుతెరలేపడం సిగ్గుచేటన్నారు.ఇన్నాళ్లూ పులివెందులలో భయానక రాజకీయాలతో ఆధిపత్యం కొనసాగించిన వైసీపీకి ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికలను ఎదుర్కోవడం చేతకావడం లేదని మంత్రి విమర్శించారు. మహిళలు,వృద్ధులు, సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ముందుకు వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజల మద్దతును పొందలేకపోతే హింసాత్మక వాతావరణం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

పోలింగ్ సందర్భంగా వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, ఘర్షణలు చోటుచేసుకోవడం, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడం



అత్యంత దురదృష్టకరమన్నారు. ఎన్నికల ప్రక్రియను చిత్రీకరించే మీడియా ప్రతినిధులపైనా దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పేర్కొన్నారు. ఈ ఘటనల వెనుక ఉన్నవారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసీపీ కార్యకర్తలు ఓటర్లను అడ్డుకుంటున్నారనే ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరగాలన్నారు. హింసకు పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. పులివెందుల అంటే జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరి బానిసలూ కాదని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయని, ఓటమి భయం పట్టుకున్నప్పుడల్లా విధ్వంసం సృష్టించి ఇతరులపై నిందలు మోపడం వైసీపీకి రాజకీయ అలవాటుగా మారిందని విమర్శించారు. ఒకవైపు పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తతలు నెలకొంటుంటే మరోవైపు జగన్ రాజకీయ విన్యాసాలు ప్రదర్శించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజల ముందుకు వెళ్లి వారి తీర్పును స్వీకరించే ధైర్యం జగన్‌కు లేదని, ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తి ఓటు వేయకుండా వెనక్కి వెళ్లి ప్రజాస్వామ్యం గురించి నీతులు చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే తప్ప జగన్ కాదని గుర్తుంచుకోవాలి అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

పులివెందులలో జగన్ డైరెక్షన్‌లోనే అరాచకం



- దశాబ్దాల వైఎస్ ఆధిపత్యానికి ఈ ఎన్నికలతో చరమగీతం
- వారి వాహనాలను వారే తగలబెట్టుకుని టీడీపీపై నెట్టే కుట్ర
- ఎన్నికల సమయంలో జగన్ భారీ కాన్వాయ్‌తో రావడం చట్టవిరుద్ధం
- ఎమ్మెల్సీ వర్ల రామయ్య

మంగళగిరి (చైతన్యరథం): 'పులివెందుల దశాబ్దాలుగా వైఎస్ కుటుంబం గుప్పిట్లో ఉండేది. గ్రామం మున్సిపాలిటీగా మారిన తర్వాత కూడా చుట్టుపక్కల ప్రాంతాలన్నీ వారి ఆధిపత్యంలోనే ఉండేవి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పులివెందులలో కూడా స్వేచ్ఛాయుత, ప్రశాంతమైన ఎన్నికలు జరగాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రభుత్వ యంత్రాంగం, రాష్ట్ర ఎన్నికల సంఘం పటిష్టంగా పనిచేయడం ప్రారంభమైంది. దొంగ ఓట్లు, రిగ్గింగ్, తరతరాలుగా కొనసాగుతున్న దొడ్డిదారి పద్ధతులు ఇక నడవవని స్పష్టమైంది. దీనితో జగన్‌మోహన్‌రెడ్డి కళ్లుతేలిపోయాయి. నదిలో కొట్టుకుపోతున్న వ్యక్తి ఏదైనా ఆసరా దొరికితే పట్టుకుని బయటపడాలని చూసినట్లు ఈరోజు జగన్‌మోహన్ రెడ్డి పరిస్థితి ఉంది.' అని ఎమ్మెల్సీ వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయంఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 'పులివెందులలో వైఎస్ ప్రమీలారెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రజలు వైఎస్ కుటుంబం అరాచకాలను ఇక భరించే స్థితిలో లేరు. ఈ విషయం తెలిసిన జగన్ పోలింగ్ రోజున చేతులు మడతపెడతాను అని ప్రకటించారు. ఇది రౌడీలకు, అసాంఘిక శక్తులకు, రిగ్గింగ్ చేసే వారికి ధైర్యం ఇచ్చే ప్రయత్నమే. అందులో భాగంగానే రాత్రివేళల్లో బయటి నుంచి ఓటర్లను తీసుకొచ్చి తోటల్లో దాచి ఉంచారు. ట్రాక్టర్లు, కార్లపై జనాన్ని తీసుకొచ్చారు.అయినా పోలీసులు నిఘా ఉంచడంతో దొంగఓటు వేసే అవకాశం లేక పోయింది. ఏం చేయాలో తెలియక వారి వాహనాలకు వాళ్లే నిప్పు పెట్టుకున్నారు. జగన్‌మోహన్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ కుట్ర జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గెలవాలన్న ఆలోచన లేకుండా కనీసం తన పిన్ని ప్రమీలారెడ్డినైనా గెలిపించుకోవాలనే ఉద్దేశంతోనే ఈ అరాచకం సృష్టిస్తున్నారు.' అన్నారు.

'పులివెందులలో గతంలో ఎవరో వచ్చి ఓట్లు వేసేవారు.ఇప్పుడు అందరూ స్వేచ్ఛగా వచ్చి ఓటువేస్తున్నారు. ఈ వాతావరణాన్ని చెడగొట్టడానికే వాళ్లు తమ వాహనాలను తగలబెట్టుకుని తెలుగుదేశం పార్టీపై,కూటమిపై నెట్టేప్రయత్నం చేస్తున్నారు. జాతీయ మీడియాను ఎందుకు పిలిపించారు? గతంలో అరాచకాలు జరిగినప్పుడు ఎందుకు పిలవలేదు? హెలికాప్టర్‌కు కలెక్టర్ అనుమతి ఇవ్వలేదనిచేస్తున్న ప్రచారం పూర్తి అబద్ధం. అనుమతి వచ్చింది. ఎన్నికల సమయంలో భారీ కాన్వాయ్‌తో రావడం చట్టవిరుద్ధం. చంద్రబాబునాయుడు కూడా ఎన్నికలసమయంలో ఇలా వెళ్లరు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, పోలీసులు,రెవెన్యూ అధికారులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు.చట్టానికి మాత్రమే భయపడాలి. రాష్ట్ర ఎన్నికల సంఘం నియంత్రణలోనే మొత్తం ప్రక్రియ జరుగుతోంది.పులివెందుల్లో ఈసారిస్వేచ్ఛాయుత ఎన్నికలు జరగాలని, ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నాం. తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత ఎన్నికలనే కోరుకుంటాయి. పులివెందు లలో జరుగుతున్న కుట్రలు, అరాచకాలు పూర్తిగా జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకే జరుగుతున్నాయి' అని రామయ్య స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుస్తారు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



గాజువాక (చైతన్యరథం): జీవీఎంసీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తన సతీమణి లావణ్యదేవితో కలిసి గాజువాక హైస్కూల్ రోడ్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత కీలకమైందని, ప్రతి ఒక్కరూ తమఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్య క్షేత్రంలో ప్రజలు అన్నిఅంశాలను నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు, రాష్ట్ర వికాసానికి ఓటు ఒక బలమైన పునాది అని, ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ అఖండ మెజారిటీతో విజయం సాధించి విశాఖ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

పులివెందులలో జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

- వైసీపీ కార్యకర్తల అరాచకాలను పరిశీలించడానికే జగన్ హెలికాప్టర్లో చక్కర్లు కొట్టారు
- పులివెందులలో వైసీపీ ఎన్నికల అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనరుకు టీడీపీ బృందం ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): పులివెందులలో పరువు కాపాడుకోవడం కోసమే జగన్మోహన్ రెడ్డి పడరాని పాట్లు పడుతున్నారని ఎమ్మెల్సీ వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. పులివెందులలో వాళ్ల కార్లు, ట్రాక్టర్లను వాళ్లే తగలబెట్టుకుని తిరిగి అమాయక ఓటర్లపై ఆ తప్పును నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తోటలో ఉండే కార్లు, ట్రాక్టర్లు మంటల్లో తగలబడిపోతే సాధారణ ఓటర్లకు ఏంసంబంధమని ప్రశ్నించారు. పక్క ప్రణాళికతో నేషనల్ మీడియాను వాళ్లే స్వయంగా పరుగులు పెట్టించి చివరికి వాళ్ల ప్లాన్ బెడిసి కొట్టడంతో ఇండియాటుడే వీడియోగ్రాఫర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు.తిరిగి ఆ తప్పును టీడీపీ నేతలపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక మీడియాకు లేని సమాచారం నేషనల్ మీడియాకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి కావాలనే హెలికాప్టర్‌లో చక్కర్లు కొడుతూ తిరిగి తనను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని విమర్శించడం విడ్డూరమన్నారు. వైసీపీ నాయకులు ఎన్నికల్లో ఎలారిగ్గింగ్ చేస్తున్నారు,ఓటర్లను ఎలా ప్రభావితం చేస్తున్నారో తెలుసుకోవడానికే జగన్ గాల్లో చక్కర్లు కొట్టారని విమర్శించారు. ఈ మేరకు పులివెందులతో పాటు రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనరు అనిల్ చంద్ర పునేఠాకు ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు.

అనంతరం రామయ్య మీడియాతో మాట్లాడారు... 'పులివెందులలో వైసీపీ గెలుపు కోసం ఎక్కడ లేని విధ్వంసాలు సృష్టిస్తోంది. మూడు రోజుల్లో రెండు సార్లు జగన్మోహన్ రెడ్డి పులివెందుల వెళ్లారు. దొంగే దొంగ అని అరిచినట్టుగా జగన్ తీరు ఉంది. పక్క ప్రణాళికతో జగన్మోహన్‌రెడ్డి విధ్వంసాలు సృష్టిస్తున్నారు. పులివెందులలో తన పిన్ని ప్రమీలమ్మను గెలిపించడం కోసం జగన్ అరాచకాలకు పాల్పడుతున్నారు. ఓటర్ల ఆలోచన తీరు మారింది. ప్రజాస్వామ్యంలో అభివృద్ధిని చూసే ప్రజలు ఓట్లు వేస్తారు. పులివెందులలో జగన్ పిన్ని ఓడిపోయే పరిస్థితిలో ఉన్నారు. అందుకే పురువు కోసం పడరానిపాట్లు పడుతున్నారు. కార్యకర్తలను రెచ్చగొట్టేలా మాట్లాడారు. కాలర్లు మడత పెట్టండి అంటూ జగన్ స్వయంగా రెచ్చగొట్టారు. జాతీయ మీడియాపై వైసీపీ వాళ్లే దాడి చేసి లేని అపోహలు సృష్టి చేస్తున్నారు. గతంలో పులివెందులలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎప్పుడూ జగన్ గెలిచిన సందర్భాలు లేవు.' అని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుతంగా శాంతియుతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనరుకు విజ్ఞప్తి చేశారు. పునేఠాను కలిసిన వారిలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్ ఉన్నారు.

చైతన్యరథం

30-40 రోజుల్లో పూర్తయ్యే విద్యుత్ పునరుద్ధరణ పనులు

వారంలో పూర్తి చేయడమే లక్ష్యం

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- ప్రాణాలను పణంగా పెట్టి శ్రమిస్తున్న సిబ్బందికి అభినందనలు
- స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం



పాలకొల్లు (చైతన్యరథం): అర్నబ్ తుఫాను బీభత్సంతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అహర్నిశలూ శ్రమిస్తున్న వేలాది మంది విద్యుత్ సిబ్బందికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అండగా నిలిచారు. విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బందికి స్వయంగా భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ఏఎంసీ ఇండోర్ విద్యుత్ ఉప కేంద్రం వద్ద విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సిబ్బందికి స్వయంగా భోజనాలు వడ్డించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేస్తూ కొద్దిసేపు ఆత్మీయంగా గడిపారు. సిబ్బంది కష్టసుఖాలను అడిగి తెలుసుకుని వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... 'అర్నబ్ తుఫాను ధాటికి విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. 9 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వేలాది కిలోమీటర్ల మేర విద్యుత్ వైర్లు తెగిపోయాయి. వేలాది ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. గత ఐదు రోజులుగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాం' అని చెప్పారు.

సాధారణ పరిస్థితుల్లో 30 నుంచి 40 రోజులు పట్టే పునరుద్ధరణ పనులను కేవలం వారంలోనే పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని వెల్లడించారు. విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు పనులను మరింత వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. అర్నబ్ తుఫాను తీవ్రతను గతంలో ఎన్నడూ చూడలేదని 70 నుంచి 80ఏళ్ల వయసున్న వృద్ధులు సైతం చెబుతున్నా రని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ లేకుండా గంట కూడా గడపలేని ప్రస్తుత పరిస్థితుల్లో నాలుగైదు రోజు లుగా సరఫరా నిలిచిపోవడంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసన్నారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పునరుద్ధరణ పనులను అత్యంత ప్రాధాన్యంగా చేపట్టినట్టు తెలిపారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యుత్ సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారని మంత్రి తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రతికూల వాతావరణంలోనూ ప్రాణాలను సైతం పణంగాపెట్టి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వారిసేవలు అభినందనీయమన్నారు. విద్యుత్ సిబ్బందిలో మరింత ఉత్సాహం నింపేందుకు వారికి అవసరమైన టిఫిన్, భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. స్వయంగా వారితో కలిసి భోజనం చేయడం, ఆత్మీయంగా పలకరించడం ద్వారా వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం ఇచ్చినట్లవుతుందని పేర్కొన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తయ్యేందుకు ప్రజలు కూడా అధికారులకు, సిబ్బందికి సహకరించాలని మంత్రి రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

పులివెందులలో జగన్నాటకం

మరోసారి బట్టబయలు

- రిలీవింగ్ ఏజెంట్లను తీసుకొచ్చి ఆర్వో ఆఫీసు ముందు ధర్నా చేయడం దారుణం
- రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఎన్నికల అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనరుకు ఎన్డీయే కూటమి నేతల ఉమ్మడి ఫిర్యాదు



విజయవాడ (చైతన్యరథం): నకిలీ పోలింగ్ (రిలీవింగ్) ఏజెంట్లతో ఆర్వో ఆఫీసు ముందు జగన్ ధర్నా చేయడం సిగ్గు చేటని ఎమ్మెల్సీ వర్ల రామయ్య మండిపడ్డారు. పులివెందులలో జగన్‌రెడ్డి నాటకం ఇవాళ మరోసారి బట్టబయలైందని విమర్శించారు. నాలుగు దశాబ్దాలుగా వైఎస్ కుటుంబం నిర్మించిన పులివెందుల సామ్రాజ్యం కూలిపోతుందనే బాధతోనే జగన్ ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. పులివెందులతో పాటు రాష్ట్రం లని మిగతా ప్రాంతాల్లో వైసీపీ నాయకులు చేసిన అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనరు అనిల్ చంద్ర పునేఠాకు కూటమి నేతలు ఫిర్యాదు చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రాజు, జనసేన నేత మారుతిరావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్, బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్సీ వర్ల రామయ్య మాట్లాడుతూ... పులివెందులకు జాతీయ మీడియాను తీసుకొచ్చి తిరిగి వాళ్లపైనే దాడి చేశారన్నారు. వాళ్లకు అనుకూలంగా కవర్ చేయట్లేదని వీడియో గ్రాఫర్‌పై దాడి చేసి టీడీపీ నాయకులపై నెట్టే ప్రయత్నం చేశారన్నారు. విజయవాడలో పోటీ చేసిన భాగ్యలక్ష్మి గెలవాలని ఆయన ఎప్పుడూ అనుకోలేదు. ఆమెకు ఓటు వేయమని కూడా చెప్పలేదన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ... పులివెందులలో ఓటమి భయంతోనే మాజీ ముఖ్యమంత్రి ముందే ప్లాన్ చేసుకుని పెద్ద డ్రామాకు తెరతీశారన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన వ్యక్తే రోడ్డుపై బైఠాయించి చట్టాన్ని ఉల్లంఘించారన్నారు. ఇవన్నీ ఎన్నికలు సరిగ్గా జరగలేదని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఆడుతున్న నాటకాలే అన్నారు. జనసేన సీనియర్ నాయకుడు మారుతిరావు మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా వినియోగించుకోని జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు.

రంగంలోకి 'క్విక్ రియాక్షన్ టీమ్'

పోలింగ్‌లో వైసీపీ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన నేతలు



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ సమయంలో కూటమి అభ్యర్థులకు పలు వార్డుల్లో ఆటంకాలు కల్పించటానికి వైసీపీ సిద్ధమైన నేపథ్యంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ నేతృత్వంలో క్విక్ రియాక్షన్ టీం ఏర్పాటు చేశారు. పలు వార్డుల నుంచి వచ్చిన అత్యవసర ఫోన్ కాల్స్‌కు తక్షణం స్పందిస్తూ గుంటూరు నగరమంతటా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్‌లతో కలిసి అవాంఛనీయ సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొని అండగా నిలిచారు. ఫిర్యాదులు చేసిన వెంటనే స్పందించి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన అధికారులకు, పోలీసులు ఉన్నతాధికారులకు క్విక్ రియాక్షన్ టీం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. తొలుత క్విక్ రియాక్షన్ బృందం సభ్యులు వారి పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోరంట్ల, స్వర్ణభారతి నగర్, జేకేసీ కళాశాల, సాయి ఆదిత్య స్కూల్, స్టాల్ గర్ల్స్ స్కూల్, ఏటీ అగ్రహారం, ఎస్‌కేబీఎం స్కూల్, ఎన్జీవో కాలనీ 37, 38 బూత్‌లు, పట్టాభిపురం హైస్కూల్, పుల్లయ్య స్కూల్, గుంటూరు తూర్పులో వెంగళరావు నగర్, రెడ్డి పాలెం, గోరంట్ల, హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బూత్‌లు, మాజేటి గురవయ్య స్కూల్, చుట్టుగుంట, నల్లపాడు, మున్నంగి స్కూల్, వెంకటేశ్వర బాలకుటీర్, గుజ్జనగుండ్ల మున్సిపల్ స్కూల్, చిన్మయ స్కూల్, గార్డెన్స్ దివ్యాంగుల హాస్టల్, పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్, నగరంలోని నవీన స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంతాల్లో టీం సభ్యులు విస్తృతంగా పర్యటించారు. శ్యామలానగర్ బాలకుటీర్, గుజ్జనగుండ్ల మున్సిపల్ స్కూల్, ఎన్జీవోస్ కాలనీ బూత్‌ల వద్ద తీవ్ర ఘర్షణలు జరగ్గా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరం పరిష్కరించి పరిస్థితులను అదుపుచేశారు. ఘర్షణలను ఎదుర్కొన్న బృందంలో రాజశేఖర్, శేషాద్రి సాంబశివరావు, బుల్లా కుమార్‌బాబు, మంత్రివాడి అభినయ్, యస్వంత్, శ్రీను, నవీన్, అజయ్, శివ తదితరులు వున్నారు.



ఆత్మకూరు మున్సిపాలిటీ

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తాం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు (చైతన్యరథం): ఆత్మకూరు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంపై దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణకు సహకరించిన అధికారులకు, పోలీసు సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలకు, ముఖ్యంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఆత్మకూరు పట్టణ ప్రజలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు చూపిన ఉత్సాహం ప్రజాస్వామ్యంపై వారికున్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఆత్మకూరు మున్సిపాలిటీలో 73.09 శాతం పోలింగ్ నమోదు కావడం విశేషమని, ముఖ్యంగా 27వ వార్డులో 89.44 శాతం పోలింగ్ నమోదవడం ప్రజల చైతన్యానికి ప్రతీక అని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రచారంలో సమన్వయంతో పనిచేశారన్నారు. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి డాక్టర్ భూమిరెడ్డి షకీలాకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

ఎన్నికలు ముగిసిన అనంతరం రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. ఐదేళ్ల పదవీ కాలంలో చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రతి ఏటా ప్రణాళికలు రూపొందించి, వాటి ప్రకారం పరిపాలన సాగిస్తామని తెలిపారు.

పక్కా ప్లాన్ ప్రకారమే జాతీయ మీడియాపై వైసీపీ దాడి

- రాష్ట్ర పరువు తీసే ఆ పార్టీ కుట్రను భగ్నం చేస్తాం
- నిందితులను కఠినంగా శిక్షిస్తాం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): కడప జిల్లా పులివెందులలో ఎన్నికల పోలింగ్ కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులపై వైసీపీ ముఠా పక్కా ప్లాన్ ప్రకారమే దాడి చేసిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ దుశ్చర్యను పార్టీ తరపున ఆయన తీవ్రంగా ఖండించారు. 'జాతీయ మీడియా ప్రతినిధులపై కావాలనే భౌతిక దాడులకు తెగబడి, వారి పరికరాలను ధ్వంసం చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. జాతీయ మీడియాపై దాడి జరిగితే నిజంగానే రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందనే తప్పుడు సంకేతాలను దేశవ్యాప్తంగా పంపాలనే హీనమైన ఆలోచనతోనే వైసీపీ ఈ ఘాతుకానికి ఒడిగట్టింది. కూటమి ప్రభుత్వానికి, రాష్ట్రానికి చెడ్డపేరు తేవాలనే దురుద్దేశంతోనే ఈ పక్కా స్కెచ్ వేశారు. విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికే పెద్ద ప్రమాదకరం. ఇలాంటి రౌడీయిజం, రాజకీయ కుట్రలను మా ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదు. ఈ ప్లాన్ వెనుక ఉన్న సూత్రధారులను, దాడికి పాల్పడిన నిందితులను తక్షణం గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బాధ్యులు ఎంతటి వారైనా సరే చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తాం. మీడియా మిత్రుల రక్షణకు మా ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉంది.' అని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

తుపాను నష్టాలపై కేంద్రానికి సమగ్ర నివేదిక

- కేంద్ర బృందం సభ్యురాలు కొల్లు రేఖారాణి, కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఎస్ఈ
- పశ్చిమగోదావరి జిల్లాలో విస్తృతంగా పర్యటించిన అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం
- క్షేత్ర స్థాయిలో పంటలు, మత్స్యకార బోట్లు, ఆక్వా, దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పరిశీలన



నరసాపురం/పాలకొల్లు (చైతన్యరథం): తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వ్యవసాయ, ఆక్వా, విద్యుత్, ఉద్యాన పంటలను ఆదివారం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కేంద్ర బృందం, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించి రైతలతో మాట్లాడారు. పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేయడంతోపాటు ఉపగ్రహ చిత్రాలు, రిమోట్ సెన్సింగ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు బృందం తెలిపింది. హైదరాబాద్‌కు చెందిన రేఖారాణి కొల్లు, కేంద్ర జలవనరుల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, సిడబ్ల్యుసితో కలిసి నలుగురు సభ్యులతో అంతర్ మంత్రిత్వశాఖల సమన్వయ కేంద్ర బృందం ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించింది.

కేంద్ర జల సంఘం ఎస్ఈ, కృష్ణా-కోఆర్డ్ సర్కిల్, కేజీబీవో హైదరాబాద్‌కు చెందిన రేఖారాణి కొల్లు, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్‌వీఎస్‌పీ శర్మ, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అలోక్ జవహర్, కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ఎస్‌కే రాకేష్‌కుమార్ సింగ్ పర్యటనలో వున్నారు. వారి వెంట ఏపీ సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి వున్నారు.

ఆచంట నియోజకవర్గం పరిధిలోని పెనుగొండ మండలం వడలి గ్రామంలో ఈదురుగాలులు, భారీ వర్షాలకు నేలకొరిగిన వరి చేలను, ధ్వంసమైన అరటి పంటలను కేంద్రబృందం ప్రత్యక్షంగా పరిశీలించింది. సభ్యులు నేరుగా రైతులతో సంభాషించి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రతినిధులు రైతులతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టిందని, కేంద్రానికి వాస్తవాలను నివేదిస్తామన్నారు.

పాలకొల్లు నియోజకవర్గంలో ఈదురుగాలులకు విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్లను పరిశీలించారు. తుపాను ప్రభావంపై పాలకొల్లు పుర పాలక సంఘ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించారు.విద్యుత్ పునరుద్ధరణకు 2వేల మంది సిబ్బంది సేవలందిస్తున్నా రని, తెలంగాణ రాష్ట్రం నుంచి అదనపు సిబ్బంది రప్పించామని కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. యలమంచి విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సామగ్రి, సిబ్బంది నిర్వహిస్తున్న విద్యుత్ పునరుద్ధరణ పనులను కేంద్ర బృందం పరిశీలించింది. యలమంచిలి మండలం ఆర్యపేటలో తుఫాను తాకిడికి విరిగిపడిన పెద్ద రావిచెట్టును, ధ్వంసమైన భవనాన్ని తనిఖీ చేసి బాధితులు దొంగ శ్రీనివాస్, పిల్లి వెంకటేశ్వరరావు, పద్మలను పరామర్శించారు. పాలకొల్లు-నరసాపురం మార్గంలో తుఫాను తాకిడికి పడివున్న వృక్షాలను స్వయంగా పరిశీలించారు. పాలకొల్లు మండలం దిగమర్రు-చించినాడ రోడ్డులో దెబ్బతిన్న రొయ్యల చెరువులను, ఏరియేటర్లు, ఫీడ్ షెడ్డులను పరిశీలించి ఆక్వా రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

నరసాపురం సెంటర్లో ధ్వంసమైన విద్యుత్ టవర్‌ను పరిశీలించారు. నరసాపురం మండలం లిఖితపూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలపై విరిగిపడిన వృక్షాన్ని, జరిగిన నష్టాన్ని పరిశీలించారు. నరసాపురం మండలం బియ్యపుతిప్పలో ధ్వంసమైన మత్స్యకారుల బోట్లను పరిశీలించి వారితో మాట్లాడారు. నరసాపురం మండలం రామన్నపాలెంలో నీట మునిగిన పంట పొలాలు, కొబ్బరి చెట్లను పరిశీలించి రైతులను పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్, మెట్రేవు గ్రామంలో తుఫాను బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కేంద్ర బృందం సభ్యులు సందర్శించి బాధితులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

రైతులు, బాధితులతో ముఖాముఖి

క్షేత్ర పర్యటనలో భాగంగా బృందం సభ్యులు నేరుగా రైతుల వద్దకు వెళ్లి పంట నష్టాల తీవ్రతను, ఆక్వా రైతులను కలిసి వారికి జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం, పునరావాస చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసిన బాధితుల వివరాలను బృందానికి కలెక్టర్ వివరించారు.

కేంద్ర బృందం స్పందన

పశ్చిమగోదావరి జిల్లాలో వరి పంటలు, ఉద్యాన పంటలు, ఆక్వా రంగానికి జరిగిన నష్టం తమను తీవ్రంగా చలింపజేసిం దని కేంద్ర బృందం పేర్కొంది. తుఫాను వల్ల జరిగిన వాస్తవ నష్టాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి సమగ్ర నివేదిక అందజేస్తామని తెలిపారు. పర్యటనలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనరు టి.రాహుల్‌కుమార్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ, నరసాపురం ఆర్డీవో కె. దాసరాజు, పెనుగొండ తహసీల్దారు అనితకుమారి, ఎంపీడీవో టీఎస్ మూర్తి, పాలకొల్లు తహసీల్దారు, పాలకొల్లు మున్సిపల్ కమిషనరు, వివిధ శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





బెంగళూరులో స్కెచ్...
పులివెందులలో యాక్షన్

- పులివెందులలో జగన్ కుట్రలు చిత్తు
- ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన ప్రజలు
- ప్రజల ఓటు హక్కును చూసి ఓర్వలేకే జగన్ డ్రామాలు
- రిగ్గింగ్‌లు, దౌర్జన్యాలు లేకపోతే జగన్‌కు ఓటమి భయం
- చొక్కా మడతబెడతానన్న జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పిన పులివెందుల ప్రజలు
- షెడ్యూల్ కంటే ముందే వచ్చి, ఏమీ జరగకపోయినా ఏదో జరిగిపోయినట్టు జగన్ హడావుడి
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి (చైతన్యరథం): పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేయడం చూసి ఓర్వలేక పోలింగ్‌ను అడ్డుకునేందుకే పులివెందులలో జగన్ డ్రామాలు ఆడాడని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రజాస్వామ్యాన్న ఖూనీ చేసేందుకు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తున్న రాష్ట్రఎన్నికల సంఘం, పోలీసులపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరుగుతోంది. కొన్నిచోట్ల మాత్రమే కావాలని గొడ్డలి పార్టీ హింసాత్మక వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేసింది. మిగిలిన అన్ని ప్రాంతాల్లో ప్రజలు తమ ప్రజాస్వామ్య హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నా రు. తనను తాను ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా చెప్పుకుంటూ, ప్రత్యేక కుర్చీ వేయాలి, హోదా ఇవ్వాలి, లేదంటే అసెంబ్లీకి రానని బెదిరించే జగన్ రెడ్డికి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడం నచ్చడం లేదు" అన్నారు.

దశాబ్దాల జగన్ రిగ్గింగ్ చరిత్రకు చెక్

'దశాబ్దాలుగా కడపలో వైఎస్ కుటుంబం రిగ్గింగ్‌లు, దౌర్జన్యాలు, దాడులు, దొంగ ఓట్లతో గెలవడానికి అలవాటు పడింది. నేడు పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతుండటంతో జగన్ భయపడుతున్నారు. పులివెందుల ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసుకునే హక్కును కూటమి ప్రభుత్వం కల్పించడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. తన నియోజకవర్గంలో ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఓట్లు వేస్తే తన ఫ్యాక్షనిజం, రౌడీయిజం ఏమైపోతాయనే భయంతోనే బెంగళూరు నుంచి పులివెందులకు పరుగెత్తుకొచ్చారు. ప్రజా స్వామ్యం గెలవడాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నా రు. మధ్యాహ్నం 3 గంటల నాటికి పులివెందులలో 61.18 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 54,466 ఓట్లకు సుమారు 33,322 ఓట్లు పోలైనట్టు ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. 2021లో పులివెందుల ప్రజలకు ఓటు వేసే హక్కు లేకుండా చేశారు. కనీసం నామినేషన్లు వేసే స్వేచ్ఛ కూడా కల్పించలేదు. నేడు కూటమి ప్రభుత్వం అండతో ప్రజలు స్వేచ్ఛగా, ఆనందంగా ఓటు వేస్తున్నారు. ఇందుకు పోలింగ్ గణాంకాలే నిదర్శనం. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు వస్తుండటాన్ని చూసి ఓర్వలేక, ఓడిపోతామనే భయంతో జగన్ పులివెందులలో రౌడీలను దింపారు. రెండు రోజుల క్రితం పులివెందులకు వచ్చి చొక్కా మడతబెట్టి ఓటర్లను మడతబెడతానన్నట్లుగా వీధి రౌడీలా మాట్లాడిన జగన్‌కు ప్రజలే సమాధానం చెప్పారు. 'నువ్వు ఏం మడతబెట్టి వచ్చినా మేము ఓటు వేసి తీరుతాం' అని ప్రజలు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. వారిని అడ్డుకునేందుకే గూండాలను రంగంలోకి దించారు' అని విమర్శించారు.



జగన్ హెలికాప్టర్ డ్రామా

'జగన్ బెంగళూరు నుంచి పులివెందులకు వస్తుంటే అధికారులు హెలికాప్టర్‌ను అడ్డుకున్నా రంటూ కొత్త డ్రామాకు తెరలేపారు. జగన్ అధికారిక షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు బెంగళూరులో బయల్దేరి 12.50 గంటలకు పులి వెందులకు చేరుకోవాల్సి ఉంది. ఇందుకు అధికారులు అనుమతి కూడా ఇచ్చారు. ఈ షెడ్యూల్ వాస్తవం కాదని జగన్ చెప్పగలరా? కానీ ఉదయం 10.01 గంటలకే సాక్షి మీడియాలో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్, అధికారులు అనుమతి ఇవ్వలేదంటూ తప్పుడు ప్రచారం ప్రారంభించారు. జగన్ ప్రకటించిన షెడ్యూల్ ఒకటైతే, ఆయన వచ్చిన సమయం మరొకటి. పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేస్తున్నారని, తమ పార్టీ ఓడిపోయే పరిస్థితి ఉందని స్థానిక నేతల నుంచి సమాచారం అందగానే చొక్కాకున్న గుండీలు కూడా సరిగా పెట్టుకోకుండా జగన్ హడావుడిగా బయల్దేరారు. ఎన్నికలను ఎలాగైనా అడ్డుకోవాలనే కుట్రతోనే షెడ్యూల్ కంటే ముందుగా పులివెందుల చేరుకున్నారు" అని ఆరోపించారు.

పులివెందుల ప్రజలు జగన్‌కు ఎందుకు ఓటు వేయాలి

'సొంత బాబాయిని హత్య చేసినందుకా? చెల్లి ఆస్తిని కాజేసినందుకా? మేనకోడలి పెళ్లిని అడ్డుకుంటున్నందుకా? పులివెందుల అభివృద్ధిని నిలిపివేసినందుకా? 2019-24 మధ్య పులివెందుల ప్రజలకు జగన్ చేసిన మేలు ఏమిటి? సొంత బాబాయిని హత్య చేయించి నా జీవితాన్ని నాశనం చేశావు అంటూ అవినాష్‌రెడ్డి స్నేహితుడు దస్తగిరి జగన్ కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు వచ్చాడు. చిన్నాన్నను చంపుకున్నట్లుగానే, మీ వాహనాలను మీరే తగలబెట్టుకుని ఆ నెపాన్ని ఇతరులపై నెట్టాలని చూస్తున్నారు' అని ఆరోపించారు.

ఎన్నికల హైజాక్‌కు జగన్ స్కెచ్

'పోలింగ్ బూత్‌లలో వైసీపీ ఏజెంట్లను అనుమతించినప్పటికీ, వారిని బయటకు రప్పించి ఏదో జరిగిపోతోందంటూ జగన్ తప్పుడు ప్రచారం చేశారు. నిజంగా పోలింగ్‌కు ఆటంకాలు ఏర్పడితే ఓటింగ్ శాతం ఇంత మెరుగ్గా ఎలా ఉంటుంది? ఎన్నికలను హైజాక్ చేయాలన్న జగన్ ప్రణాళిక బెడిసికొట్టింది.

ఓటు వేయడానికి వస్తున్నానని చెప్పి ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ర్యాలీ నిర్వహించి, ఓటర్లను భయపెట్టేందుకు ప్రయత్నించారు. నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తే ఆర్వో వద్దకు వెళ్లి నిబంధనల గురించి మాట్లాడదామని అనుకోవడం విడ్డూరం. ఆర్వో కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన తెలపడం కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే" అని విమర్శించారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీసులపై నిందలా?

'2021లో జరిగిన పరిస్థితులు పునరావృతం కాకుండా పూర్తి స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాత ఎన్నికలు జరగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం, ఎన్నికల సంఘం, పోలీసులు కృషి చేశారు. గతంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను చంపుతామని, నరుకుతామని బెదిరించే పరిస్థితుల నుంచి, తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలంటూ కేంద్ర హోం శాఖకు లేఖ రాసే పరిస్థితుల నుంచి రాష్ట్రం బయటపడిందనడానికి ఈ స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం. నేడు పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే జగన్ మాత్రం ఎన్నికల సంఘం, పోలీసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పులివెందులలో జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వాటిని ఎదుర్కొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జగన్ కుట్రపూరిత రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తున్నారు. ఇంకా ఆయనను నమ్ముకుని తిరిగితే వైసీపీ శ్రేణులు రాజకీయంగా భూస్థాపితం కావడం ఖాయం' అని హెచ్చరించారు.

మీడియా గొంతు నొక్కడం జగన్‌కు అలవాటుగా మారిందని పట్టాభిరామ్ విమర్శించారు. వాస్తవాలు ప్రజలకు తెలియకుండా జర్నలిస్టులపై దాడులు చేసి, ఆ నెపాన్ని ఇతరులపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడినవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

ఫేక్ జగన్... ఫేక్ షెడ్యూల్... ఫేక్ ప్రచారం

- ఓటు వేయడానికి వచ్చి దౌర్జన్యాలు చేసి తిరిగి మాపైనే నిందలా?
- హెలికాప్టర్ షెడ్యూల్ తప్పుగా ఇచ్చి పోలీసులపై నిందలా!
- పులివెందులలో రిగ్గింగ్‌కు పాల్పడుతూ ఫేక్ ప్రచారం చేస్తున్న జగన్ రెడ్డి
- ప్రమీలమ్మ దాడి జరిగిందనేది అవాస్తవం
- టీడీపీ పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి

కడప (చైతన్యరథం): ఫేక్ జగన్... ఫేక్ షెడ్యూల్ ఇచ్చి... ఫేక్ ప్రచారం చేస్తున్నాడని పులివెందుల టీడీపీ పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడుతున్న వైసీపీకి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు. ఆదివారం ఆయన వీడియో సందేశం ద్వారా పలు విషయాలు మాట్లాడారు... 'జగన్ రెడ్డి పులివెందులకు వచ్చింది ఓటు వేయడానికా? లేక తన అనుచరులతో దౌర్జన్యాలు చేయించి, తిరిగి తప్పుడు ప్రచారం చేయడానికా? పోలీసులకు తప్పుడు హెలికాప్టర్ షెడ్యూల్ ఇచ్చింది జగన్ రెడ్డి. అనుకున్న సమయం కంటే ముందుగానే వచ్చినా పోలీసులు ఎలాంటి



అభ్యంతరం చెప్పలేదు. అయినా సాక్షి మీడియాలో హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వలేదని, అడ్డుకున్నారని, ఇంధనం అయిపోవడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. పులివెందులలో హెలికాప్టర్‌కు ఇంధనం నింపే సదుపాయం ఉందా? ఇంధన సమస్యతో అత్యవసర ల్యాండింగ్ జరిగిందన్న ప్రచారంలోనే వారి ఫేక్ ప్రచారం బయటపడుతోంది' అని దుయ్యబట్టారు.

యథేచ్ఛగా వైసీపీ రిగ్గింగ్

'మొత్తం 80 పోలింగ్ బూత్‌ల్లో 70 బూత్‌ల్లో వైసీపీ ఏజెంట్లు లేరంటూ జగన్ మరో ఫేక్ ప్రచారానికి తెరతీశారు. వాస్తవానికి జూనియర్ గర్ల్స్ కాలేజీలోని 9 బూత్‌ల వద్ద జగన్ బాబాయి మన్నవరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను రప్పించి టీడీపీ ఏజెంట్లపై రాళ్ల దాడి చేసి యథేచ్ఛగా రిగ్గింగ్ చేస్తున్నారు. సత్రంపల్లిలోని 4 బూత్‌లతో పాటు ఉర్దూ పాఠశాల, వెంకటాపురం, యలమారిపల్లి, భాగ్యరాపురం, జగన్ ఇంటి పక్కనున్న మరో 4 బూత్‌ల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వైసీపీ శ్రేణులే పోలింగ్ కేంద్రాల్లోకి చొరబడి అక్రమాలకు పాల్పడుతూ, తిరిగి మాపైనే నిందలు వేయడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం' అని పేర్కొన్నారు.

ప్రమీలమ్మపై దాడి అంటూ ఫేక్ ప్రచారం

'కొన్ని పేపర్లు పట్టుకుని చూపిస్తూ... వారంతా ఏజెంట్లని చిత్రీకరించే ప్రయత్నం జగన్ చేస్తున్నాడు. వైఎస్ ప్రమీలమ్మపై దాడి జరిగిందంటూ మరో ఫేక్ ప్రచారం చేస్తున్నాడు. జగన్ పక్కనే ఉన్న ఆమెకు ఎలాంటి గాయాలూ కనిపించలేదు. వాస్తవాలను పక్కనపెట్టి, ఏమీ జరగకుండానే జరిగిపోయినట్లు చిత్రీకరించడం ద్వారా జగన్ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నాడు. 40 ఏళ్లుగా రిగ్గింగ్‌లు, దొంగ ఓట్లతో గెలుస్తూ వచ్చిన జగన్ రెడ్డికి ఇప్పుడు ప్రజలు ఎదురుతిరగడంతో దిక్కుతోచట్లేదు. అందుకే తమ అక్రమాలను కప్పిపుచ్చుకునేం తుకే ఇతరులపై నిందలు వేస్తూ ఫేక్ ప్రచారానికి పాల్పడుతున్నారు" అని రవి అన్నారు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

'నేను అధికార పార్టీలో ఉన్నప్పటికీ నన్ను హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు జగన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. ఒకవైపు అధికార పార్టీ నేతలను నిర్బంధిస్తూ మరోవైపు వైసీపీ నేతలకు స్వేచ్ఛ కల్పిస్తుంటే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి ఎక్కడిది? నీకు అనుమతించింది ఓటు వేయడానికి మాత్రమే. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా రోడ్‌షోలు నిర్వహించి ఫేక్ ప్రచారం చేయడానికి కాదు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటున్న జగన్ రెడ్డికి, వైసీపీకి మరోసారి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు' అని బీటెక్ రవి స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతుంటే

జగన్‌కు ఎందుకింత ఆందోళన!

- ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

మంగళగిరి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పులివెందులలో గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆడుతున్న రాజకీయ నాటకాలు నేడు బట్టబయలయ్యాయని టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతుంటే ఒక్క పులివెందులలోనే ఎందుకు వివాదాలు, ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారు. గత 40 ఏళ్లుగా పులివెందుల ప్రజలు భయాందోళనల మధ్య ఓటు వేసే పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం, కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పులివెందులలో ఓటమి తప్పదనే భయంతోనే జగన్ ఈ డ్రామాలకు తెరతీశారు. వైసీపీ అంతర్గత సర్వేల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయనే ఆందోళనతో ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. హెలికాప్టర్ సాధారణంగానే ల్యాండ్ అయినప్పటికీ సాక్షి మీడియా మాత్రం అత్య వసర ల్యాండింగ్ అంటూ తప్పుడు ప్రచారం చేసింది. ఎన్నికల సమయంలో ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారు.'

అన్నారు.

'రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలతో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. విజయవాడలో 870 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ కొనసాగుతోంది. రాష్ట్రంలోని అనేక ప్రాంతా ల్లో ఎన్నికలు సజావుగా జరుగుతుంటే పులివెందు లలోనే వాహనాల దహనం, దాడులు, బెదిరింపులు, ఉద్రిక్తతలు ఎందుకు చోటుచేసుకుంటున్నాయి. ఎన్ని కల రోజున జరిగిన ఘటనలకు టీడీపీని బాధ్యులను చేసే ప్రయత్నం చేస్తున్నారు. 2024 ఎన్నికలతోనే వైసీపీ పతనం ప్రారంభమైంది. నేటి పరిణామాలు ఆ పతనానికి కొనసాగింపుగా కనిపిస్తున్నాయి. 2019–2024 మధ్య వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి, హత్యలు, దౌర్జన్యాలు, రాజకీయ కక్ష సాధింపులు పెరిగాయి. సొంత బాబాయ్ హత్యకు గురైతే నాటి వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబునాయుడి పై నిందలు మోపారు. సాక్షి పత్రికలో నారాసుర రక్తచరిత్ర అంటూ ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అదే సమయంలో ఈ కేసు దర్యాప్తులో సీబీఐ వ్యవహారా నికి అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి నేడు పులివెందులలో జగన్‌ను ప్రశ్నిస్తూ... ఓట్లు అడిగే నైతిక హక్కు



ఆయనకు లేదని నిలదీస్తు న్నారు. సొంత కుటుంబం లోనే వివాదాలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్ ఇతరులకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది.'

'2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో 33 వార్డులకు 33 వార్డులనూ అప్రజాస్వామికంగా ఏకగ్రీవం చేసుకున్నారు. నాడు అధికార బలం, డబ్బు ప్రభావం, బెదిరింపుల కారణంగానే ఏకగ్రీవాలు జరిగాయి. అదే పులివెందులలో నేడు ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితులను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. అందుకే జగన్‌కు ఆందోళన మొదలైంది. రౌడీ రాజకీయాలకు, బెదిరింపులకు చెక్ పడటంతో గొడ్డలి పార్టీలో ఆందోళన మొదలైంది. నామినేషన్ల సమయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రోజా తదితర గొడ్డలి పార్టీ నేతల అరాచకాలను ప్రజలంతా చూశారు. 2021లో మాచర్లలో తనపై జరిగిన దాడి ఒక ఉదాహరణ. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడిగా పేర్కొన్న తురక కిషోర్ తనపై, బుద్ధా వెంకన్నపై, తమ న్యాయవాదిపై దాడికి పాల్పడ్డారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ చేసిన దౌర్జన్యాలను ప్రజలు మరిచిపోలేదు. ఇప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతుంటే వాటిని అడ్డుకునేందుకు జగన్ కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇకపై ఫ్యాక్షన్ రాజకీయాలకు, గ్యాంగ్ రాజకీయాలకు, దౌర్జన్యాలకు తావులేదు. ప్రజల ఆస్తులను దోచుకున్న జగన్... కుటుంబ సభ్యుల ఆస్తుల విషయంలోనూ అదే ధోరణితో వ్యవహరిస్తున్నారు. సొంత మేనకోడలి వివాహం విషయంలో కూడా వివాదాలు సృష్టించారు. పులివెందుల ప్రజలు ఇప్పుడు ఎలాంటి భయం లేకుండా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. ఇది గొడ్డలి పార్టీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు ఇస్తున్న తీర్పు.' అని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

బీసీల రాజ్యాధికారాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష పార్టీ కుట్ర

- ఎమ్మెల్యే గల్లా మాధవి



మంగళగిరి (చైతన్యరథం): రాజకీయాల్లో అట్టడుగువర్గాలకు నాయకత్వ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎన్నికలు జరుగుతుంటే ప్రతిపక్ష నేత జగన్ అడ్డుకునే కుట్రలకు తెరతీశారని టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ' రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయి. మహిళలకు 50 శాతం, బీసీలకు 40 శాతంపైగా చంద్రబాబు అవకాశం కల్పించారు. పంచాయతీల నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వరకు బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తూ మహిళలకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం కల్పిస్తున్నాం. బీసీలకు జగన్ అన్యాయం చేస్తే... చంద్రబాబు న్యాయం చేస్తున్నారు. బీసీలు, మహిళలకు కూటమి ప్రభుత్వంతోనే రాజకీయ గుర్తింపు లభిస్తోంది. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందిస్తున్నాం. 40ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా, భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఒకప్పుడు ఒక రాజకీయ కుటుంబానికి కంచుకోటగా భావించిన ప్రాంతంలో ప్రజలు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యానికి నిదర్శనం. ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలను గొడ్డలి పార్టీ వివాదాస్పదం చేస్తూ మీడియా ప్రతినిధులపై, జాతీయ మీడియా విలేకరులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్నికలపై అభ్యంతరాలుంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలి కానీ ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం సరికాదు. పులివెందులలో మంచినీరు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. బీసీలకు రాజకీయ అధికారం, మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ పాలనా విధానం. సీఎంగా పని చేసిన వ్యక్తి ఇలా వ్యవహరించడం మన ఖర్మ. కూటమి ప్రభుత్వానికి మ్యాండేట్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ ఎన్నికలతో బీసీలు, మహిళలు, అట్టడుగువర్గాల ప్రజలు రాజకీయ ప్రాధాన్యం పొందబోతున్నారు.' అని మాధవి చెప్పారు.

పులివెందుల ఎవరి జాగీరు కాదు

- **ప్రజాస్వామ్యం ఎవరి గుప్పిట్లోనూ ఉండదు**
- **పులివెందులలో వైఎస్ కుటుంబ రాజకీయ ఉనికికే ముప్పు వస్తుందనే ఆందోళన జగన్‌లో కనిపిస్తోంది**
- **గత పాలనకు ప్రజలు 11 సీట్లతోనే సమాధానం చెప్పారు**
- **బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్**



మంగళగిరి (చైతన్యరథం): దశాబ్దాలుగా వైఎస్ కుటుంబ రాజకీయ ఆధిపత్యంలో కొనసాగిన పులివెందులలో ఇప్పుడు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు జరిగే వాతావరణం ఏర్పడటంతో జగన్‌మోహన్ రెడ్డిలో రాజకీయ ఆందోళన కనిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.బుచ్చి రాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి కార్యకర్తల గురించి మాట్లాడటం కంటే పులివెందులలో తన సొంత కుటుంబమైన వైఎస్ కుటుంబ రాజకీయ ఉనికి ఎక్కడ బలహీనపడుతుం దోననే ఆందోళన జగన్‌మోహన్‌రెడ్డికి ఎక్కువగా ఉందన్నట్టు ఆయన వ్యవహార శైలి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. సొంత పిన్ని వైఎస్ ప్రమీలారెడ్డి పోటీ చేస్తున్న సందర్భంలో కూడా రాజకీయ వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచకుండా వివాదాలకు తావివ్వడం ఎందుకని ప్రశ్నించారు.

పులివెందులలో వైఎస్ కుటుంబ రాజ కీయ ఆధిపత్యం తగ్గిపోతుందనే భయం తో కొందరు వ్యక్తులను రంగంలోకి దించి, కార్లు, ట్రాక్టర్లకు నిప్పుపెట్టి, రాళ్ల దాడులకు పాల్పడి ఎన్నికల వాతావరణా న్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నా యనే ఆరోపణలను తీవ్రంగా పరిగణించా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనల వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసేందుకు సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవా లని డిమాండ్‌చేశారు. ఈ పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

'జగన్ మోహన్ రెడ్డి! మీ గత ఐదేళ్ల పాలనను రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారు. వారు తమ తీర్పును 2024 అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టంగా వెల్లడించారు. 175 అసెంబ్లీ స్థానాల్లో కేవలం 11 స్థానాలకే మీ పార్టీని పరిమితం చేశారు. అయినా ప్రజలతీర్పు నుంచి పాఠాలు నేర్చుకోకుం డా, ప్రతి అంశాన్ని రాజకీయ వివాదంగా మార్చడంద్వారా సాధించేది ఏమిటి? పులి వెందుల మీ కుటుంబానికి రాజకీయంగా పట్టున్న ప్రాంతం కావచ్చు. కానీ అది మీ కుటుంబ వ్యక్తిగత ఆస్తి కాదు. మీ పూర్వీ కుల రాజకీయ ప్రస్థానం కావచ్చు, మీ కుటుంబానికి ఉన్న రాజకీయ గుర్తింపు కావచ్చు.. అవన్నీ ప్రజల విశ్వాసంతోనే కొనసాగాలి.మీసొంత పిన్ని పోటీ చేస్తున్న ఎన్నికల్లోనూ ప్రజాస్వామ్య ప్రక్రియకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మీపై ఉంది. పులివెందుల ప్రజలు ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నారో నిర్ణయించుకునే స్వేచ్ఛ వారికే ఉండాలి.'

'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తోంది. మహిళలు, వృద్ధులు, యువత సహా ప్రతి ఒక్కరూ ఎలాంటి భయం లేకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసే పరిస్థితులు కల్పించడం ప్రజాస్వా మ్యానికి నిజమైన గౌరవమన్నారు. ఎన్ని కల సమయంలో జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు, హెలికాప్టర్‌లో పులివెందులకు రావడం, ఎన్నికల అధికారుల అనుమతు లపై వ్యక్తం చేసిన అభ్యంతరాలపై స్పంది స్తూ... ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని బుచ్చి రాంప్రసాద్ సూచించారు. ఎన్నికల సమ యంలో ప్రజల్లో అనవసరమైన ఆందోళ నలు సృష్టించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

జగన్‌రెడ్డీ...పులివెందుల మీ కుటుంబ రాజకీయ చరిత్రలో ఒక భాగం కావచ్చు కానీ అది మీ కుటుంబానికి శాశ్వత రాజకీయ హక్కు కాదు. మీ గత పాలన కు ప్రజలు 11సీట్లతో సమాధానం చెప్పా రు. ఇప్పుడు పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కుతో ఎలాంటి తీర్పునిస్తారో వేచి చూడాలి. రాజకీయ ఉనికిని కాపాడు కోవాలనే ఆందోళనతో ప్రజాస్వామ్య ప్రక్రి యపై అనుమానాలు సృష్టించకండి. అధి కారం శాశ్వతం కాదు,కుటుంబ రాజకీయ ఆధిపత్యం శాశ్వతం కాదు. ప్రజల ఓటు హక్కు మాత్రం రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రజాస్వామ్యంలో అంతిమ అధికారం ప్రజలదే' అని బుచ్చిరాంప్రసాద్ స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్

వీధి రౌడీలా ప్రవర్తిస్తున్నారు

- ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. 50 శాతం మహిళలకు, 34 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బడుగు, బలహీనవర్గాలకు రాజకీయల్లో సముచిత అవకాశాలు కల్పిస్తుంటే జగన్ రెడ్డి అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని ప్రత్తిపాడు టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బడుగు, బలహీనవర్గాల ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో పోటీ చేస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవుతున్నారు. అయితే ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి జగన్ ఓటమి భయంతో ఎన్నికల ప్రక్రియపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కొత్త డ్రామాలకు తెరతీశారు.' అన్నారు.

'పులివెందులలో గత 50 ఏళ్లుగా కొనసాగిన రాజకీయ ఆధిపత్యానికి ప్రజాస్వామ్యబద్ధంగా సవాలు ఎదురవుతుండటాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు.




తన రాజకీయ కంచుకోటగా భావించే పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేస్తుంటే ఆ పరిణామాలను తట్టుకోలేక హెలికాప్టర్ డ్రామాలు, ఏజెంట్ల పేరుతో వివాదాలు సృష్టిస్తున్నారు. ఎన్నికలు జరిగే రోజున హెలికాప్టర్ ల్యాండింగ్‌కు సంబంధించి లా అండ్ ఆర్డర్ పరిస్థితులను పరిశీలించిన తర్వాతే అధికారులు అనుమతి ఇచ్చారు. సాయంత్రం రావాలని సూచించినప్పటికీ ఎమర్జెన్సీ ల్యాండింగ్ పేరుతో ముందుగానే వచ్చారు. ఆ తర్వాత తన ఏజెంట్లను లోపలికి అనుమతించడం లేదంటూ మరో వివాదానికి తెరతీశారు. వాస్తవానికి ఏజెంట్లను తన వెంట తీసుకెళ్లింది మీరే. వారిని మీరే బయటకు తీసుకొచ్చి, ఇప్పుడు అధికారులపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం' అని రామాంజనేయుడు ప్రశ్నించారు.

'ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. అలాంటప్పుడు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎవరు అడ్డుపడ్డారు? ఎవరైనా ఆయన ఓటు వేయకుండా అడ్డుకున్నారా? అలాంటిదేమీ లేనప్పుడు ఓటు వేయకుండా... ప్రభుత్వంపై, పోలీసు అధికారులపై నిందలు వేయడం వెనుక ఉద్దేశం ఏమిటి? ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తుంటే దానిని కూడా వివాదాస్పదం చేయడం సరికాదు. జగన్ వ్యవహారశైలిని చూసి ప్రజలే ఆయన తీరును ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే తన రాజకీయ ఆధిపత్యానికి గండి పడుతుందనే ఆందోళనతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు' అని విమర్శించారు.

'రాష్ట్రవ్యాప్తంగా 11,372 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఇన్ని ప్రాంతాల్లో ఎన్నికలు సజావుగా సాగుతుంటే ఒక్క పులివెందులలోనే ఎందుకు వివాదాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి? పులివెందులలో గతంలో జరిగిన ఎన్నికలను జగన్ గుర్తు చేసుకోవాలి. 2021 మున్సిపల్ ఎన్నికల్లో 33 వార్డులకు 33 ఏకగ్రీవం కావడం వెనుక ఉన్న పరిస్థితులపై సమాధానం చెప్పాలి. గతంలో ఏకగ్రీవాల పేరుతో జరిగిన రాజకీయాలపై మాట్లాడకుండా, ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తుంటే ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది. గతంలో జరిగిన ఏకగ్రీవాలు ప్రజాస్వామ్యానికి నిదర్శనమా? ప్రజలకు నిజంగా స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కల్పించారా? అన్న ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి. దస్తగిరి ఘటనను కూడా టీడీపీకి ఆపాదించడం సరికాదు. దస్తగిరికి, టీడీపీకి సంబంధం ఏమిటి? వ్యక్తిగతంగా చోటుచేసుకున్న ఘటనలను రాజకీయాలకు ముడిపెట్టి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా జగన్ తన వైఖరిని మార్చుకోవాలి. ఎన్నికల ప్రక్రియను గౌరవించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చే తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉంది. దౌర్జన్యాలు, బెదిరింపులు, ఆరోపణలతో రాజకీయాలు చేయడం వల్ల ప్రజల విశ్వాసాన్ని పొందలేరు.' అని రామాంజనేయులు చెప్పారు.

దూసుకొస్తున్న 'మురసు' తుఫాను



- **నెల్లూరు - నర్సాపురం మధ్య తీరం దాటే అవకాశం**
- **పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం**

అమరావతి (చైతన్యరథం): నైరుతి, ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో 'మురసు' తుఫాను కేంద్రీకృతమై ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది గడిచిన 6 గంటల్లో గంటకు 27 కి.మీ. వేగంతో కదులుతోందని, ప్రస్తుతానికి చెన్నైకి 480 కి.మీ., నెల్లూరుకు 550 కి.మీ., మచిలీపట్నానికి 560 కి.మీ., ఒంగోలుకు 600 కి.మీ., విశాఖపట్నానికి 610 కి.మీ. దూరంలో ఉందని ఆయన వెల్లడించారు. సోమవారం ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుఫానుగా బలపడి ఆ తర్వాత వాయువ్య దిశగా ప్రయాణించి సోమవారం అర్ధరాత్రి-మంగళవారం తెల్లవారుజాము సమయంలో నెల్లూరు-నర్సాపురం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కి.మీ వరకు గరిష్ఠంగా 120 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్ళరాదని హెచ్చరించారు.

తుఫాను ప్రభావంతో రానున్న మూడు రోజులు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం మధ్యాహ్నం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 80-90 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ కోరారు.

తుఫాను పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, విపత్కర పరిస్థితుల్లో ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. తుఫాను వల్ల ఏ సమస్య ఎదురైనా 9552300009 మనమిత్ర ద్వారా వెంటనే అధికారులకు తెలియజేయవచ్చన్నారు. అత్యవసర సహాయం, సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని 112, 1070, 18004250101 టోల్‌ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

సహాయక చర్యల కోసం ముందస్తుగా కృష్ణా (2), బాపట్ల (2), గుంటూరు (2), నెల్లూరు (2), ప్రకాశం (2), మార్కాపురం (1), పల్నాడు (1), తిరుపతి (1)... 6 ఎన్డీఆర్ఎఫ్, 8 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరింపు చేశామని, అవసరమైతే వినియోగించడానికి మరికొన్ని బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మురసు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రానున్న మూడు రోజులు వాతావరణ కింది విధంగా ఉంటుందని ప్రఖర్ జైన్ వివరించారు.

సోమవారం (2-11-26)

కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఒకటి, రెండుచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, కోనసీమ, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మంగళవారం (3-11-26)

అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఒకటి, రెండుచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

బుధవారం (4-11-26)

కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

కూటమి అభ్యర్థుల విజయానికి

ప్రతి కార్యకర్త కృషి చేయాలి



- **చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు**
- **టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ**

రైల్వేకోడూరు (చైతన్యరథం): చిట్వేల్ మండలం నాగలవరం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, తిరుపతి జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చిట్వేల్ జెడ్పీటీసీ జనసేన అభ్యర్థి సునీల్‌కుమార్, ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి పంతగాని నరసింహులు విజయానికి కూటమి పార్టీల కార్యకర్తలు సమష్టి కృషి చేయాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న డబుల్ ఇంజిన్ సర్కారుకు స్థానిక సంస్థల్లో బలం తోడైతే ట్రిపుల్ ఇంజన్ తరహాలో అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రచారం నిర్వహించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా క్రమశిక్షణతో ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొనాలని కార్యకర్తలకు సూచించారు. కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసే వారిపై పార్టీ తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రచారంలో టీడీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి, మాజీ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు గారు, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ గారు, కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి. టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పంతగాని నరసింహులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాన్యుల్లా క్యూ లైన్‌లో నిలబడి ఓటేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ విజయ్

● ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని స్పీకర్ అయ్యన్న పిలుపు



అనకాపల్లి (చైతన్యరథం): ప్రజాప్రతినిధులుగా అత్యున్నత స్థానాల్లో ఉన్నప్పటికీ తమ హోదాను పక్కనపెట్టి, సామాన్యుల్లా క్యూ లైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుని ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. నర్సీపట్నంలోని జడ్పీ హైస్కూల్ (మెయిన్) 37/2 పోలింగ్ కేంద్రంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చింతకాయల పద్మావతి, రాజ్యసభ సభ్యులు (ఎంపీ) చింతకాయల విజయ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీవీఐపీలైనప్పటికీ వారు ఏమాత్రం ఆర్భాటానికి పోకుండా, బూత్ వద్ద నేరుగా లోపలికి వెళ్లకుండా సామాన్యుల్లా ఓటర్ల క్యూ లైన్‌లో నిలబడ్డారు. తమ వంతు వచ్చే వరకు ఓపికగా క్యూలో వేచి ఉండి, బూత్‌లోకి వెళ్లి ఓటు వేశారు. అత్యున్నత పదవుల్లో ఉన్న వీరు ఇలా అందరితో పాటు క్యూలో నిలబడటం స్థానికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... నర్సీపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో తాను స్వయంగా బూత్‌కు వచ్చి క్యూలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉంటుందని, ఎవరికి ఇష్టమైన వారికి వారు ఓటు వేసుకోవచ్చని ఆయన సూచించారు. సాధారణంగా ఎన్నికల్లో 60 నుంచి 70 శాతం మాత్రమే పోలింగ్ జరుగుతోందని, మిగతా 30 శాతం మంది బూత్‌కు ఎందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఓటు అనేది మన హక్కు అని, దానిని వినియోగించుకోకుండా ఇంట్లో ఉండిపోవడం ధర్మం కాదని ఆయన స్పష్టం చేశారు. చదువుకున్న వారు, ప్రజలందరూ నర్సీపట్నం అభివృద్ధికి ఎవరు బాగుంటారో ఆలోచించి ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.





దూసుకొస్తున్న మురసు...

వచ్చే మూడ్రోజులు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు



విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం 'మురసు' తుపానుగా బలపడింది. ఇది చురుగ్గా కదులుతోంది. గడచిన 6 గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోంది. చెన్నైకి 560 కిలోమీటర్లు, విశాఖకు 660 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 640 కిలోమీటర్లు, నెల్లూరుకు 630 కిలోమీటర్లు, ఒంగోలుకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. నేడు (సోమవారం) ఉదయానికి బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. రేపు అర్ధరాత్రి దాటాక నెల్లూరు–నరసాపురం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వచ్చే మూడ్రోజులు దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. తూర్పుగోదావరి, డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం విశాఖ, అనకాపల్లి, విజయనగరం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

అప్రమత్తమైన ప్రభుత్వం :

మురసు తుపాను వల్ల రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. నవంబర్ 3న బాపట్ల సమీపంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులతో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, వర్షపాతం అంచనాలు, జలాశయాల పరిస్థితి, విద్యుత్ వ్యవస్థపై సమీక్షించారు. ఈ క్రమంలోనే రేపటి దిల్లీ పర్యటనను కూడా సీఎం రద్దు చేసుకున్నారు. నవంబర్ 2న దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు, ముఖ్యమంత్రికి తెలిపారు. 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లోని 20 మండలాలకు అత్యంత భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేశారు. నవంబర్ 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. బుడమేరు వద్ద 32 వేల 500 క్యూసెక్కుల ప్రవాహం రావచ్చని, ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా తదితర జలాశయాల్లో భారీ వరదకు అవకాశం ఉందని అంచనా వేశారు. బలమైన గాలుల కారణంగా 12 జిల్లాల్లో 12,102 నుంచి 15,128 వరకు విద్యుత్ స్తంభాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ముందస్తు అంచనా వేశారు. మరోవైపు అర్నబ్ తుపాను నష్టం, సహాయక చర్యల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం, ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణపై ఆరా తీశారు. ఈ రోజు రాత్రికి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు సీఎంకు వివరించారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కళా వెంకట్రావు స్టెప్పులు



చీపురుపల్లి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. గరివిడి మండలం కాపుశంభాం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా టీడీపీ పాటకు ఆయన ఉత్సాహంగా స్టెప్పులు వేశారు. దీంతో కార్యకర్తలు సైతం ఉత్సాహంతో ఆయనతో స్టెప్పులు కలిపారు.

అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వం.. టీడీపీ వైపు వైసీపీ శ్రేణుల అడుగులు!

●కస్పా నౌపడ గ్రామం నుంచి వైసీపీకి చెందిన 50 కుటుంబాలు

●నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ టెక్కలి నియోజకవర్గంలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లోనూ వివిధ గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. సంతబొమ్మాళి మండలం కస్పా నౌపడ గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలతో పాటు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో వైకాపా నుంచి వచ్చిన వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యమిస్తూ పాలన సాగిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, తాగునీటి వసతుల కల్పన, సాగునీటి ప్రాజెక్టులు, రైతుల సంక్షేమం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోంది. మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులకు కార్యరూపం ఇస్తూ ప్రజలకు పాలనను చేరువ చేస్తోంది. ఇదే స్ఫూర్తితో టెక్కలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. గ్రామాలవారీగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల నేపథ్యంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారు. కస్పా నౌపడ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు పార్టీలో చేరిన వారందరికీ సముచిత గుర్తింపు, గౌరవం కల్పిస్తూ గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములను చేసుకుంటామని పేర్కొన్నారు.

నేటి నుంచి సదరం స్లాట్ల బుకింగ్ ప్రారంభం

● మొత్తం 75వేల స్లాట్లు విడుదల... స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలు, మనమిత్ర వాట్సాప్, ఏపీ పౌర సేవా పోర్టల్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం



ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి సదరం స్లాట్ల బుకింగ్ ప్రారంభించడానికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. నవంబర్ 2 (సోమవారం)న ఉదయం 10.30 గంటల నుంచి స్లాట్ల బుకింగ్ మళ్లీ ప్రారంభంకానుంది. నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించి మొత్తం 75 వేల స్లాట్లను విడుదల చేయనున్నారు. ఈ స్లాట్లు బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాల జారీ చేస్తారు. సదరం స్లాట్లను మనమిత్ర వాట్సాప్, ఏపీ పౌర సేవా పోర్టల్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా డీఎంఈ, డీఎస్‌హెచ్ పరిధిలోని 117 ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. డీఎంఈ పరిధిలోని ఆస్పత్రుల్లో (21 రకాల పరీక్షలు నిర్వహించే సౌకర్యాలు) వారానికి రెండు రోజుల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. అదే విధంగా డీఎస్‌హెచ్ పరిధిలోని ఆసుపత్రుల్లో వారానికి ఒకరోజు చొప్పున సదరం పరీక్షలకు స్లాట్లు కేటాయించనున్నారు. సదరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి స్లిప్పులు జారీ చేస్తారు.. వాటిపై ఆస్పత్రులకు సంబంధించిన సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లను కూడా ముద్రిస్తారు. ఇక నుంచి సదరం స్లాట్ బుక్ చేసుకున్న తేదీ నుంచి ఆరు నెలలలోపు పరీక్షలకు హాజరుకావాలి. ఒకవేళ పరీక్షలకు హాజరుకాలేకపోతే వారి స్లాట్లు రద్దయ్యేలా మార్పులు చేశారు.

స్లాట్ బుక్ చేసుకునేవారు తమ వైకల్యాన్ని తెలిసిన మేరకు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. లేని పక్షంలో డాక్టర్ ద్వారా ధ్రువీకరించుకోవాలి అంటున్నారు. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకునే సమయంలో తప్పుగా బుక్ చేసుకుంటే వాటిని పరిగణనలోకి తీసుకోరు. దివ్యాంగులు సమీపంలో ఉండే ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకునేందుకు వీలుగా జోనల్ విధానంలో స్లాట్ బుకింగ్ విధానం కొనసాగిస్తున్నారు. ఒకవేళ గతంలో బుక్ చేసుకున్న పాత స్లాట్లు, సదరం గుర్తింపు నంబర్లను తొలగించుకోవాల్సిన వారికి నిబంధనల ప్రకారం ఓటీపీ ఆధారంగా సేవలు అందుబాటులోకి వచ్చాయి. వైకల్యం 40 శాతం కంటే తక్కువ ఉన్న వ్యక్తులు అప్పీల్ వ్యవస్థలోకి వెళ్లి ఓటీపీ ద్వారా పాత స్లాట్, గుర్తింపు సంఖ్యను తొలగించుకునే అవకాశం కల్పించారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

గుడివాడలో ప్రతి అభివృద్ధి పనిలో కూటమి ముద్ర

●జీరో అయిన ప్రతిపక్షాలు ఏ మొహంతో ఓట్లు అడుగుతున్నాయి? : ఎమ్మెల్యే రాము



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ రూరల్ మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ఉధృతంగా కొనసాగించారు. మండలంలోని గోల్వేపల్లి, గుంటాకోడూరు, మోటూరు, దొండపాడు గ్రామాల్లో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావివెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామాల్లో సైకిల్, గాజు గ్లాసు గుర్తులపై ఓటు వేసి జడ్పీటీసీ అభ్యర్థి అంగడాల భారతి, కూటమి ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మోటూరులో ఎంపీటీసీ అభ్యర్థి మైలమాల కుమారి ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ, జనసేన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రాము స్వయంగా బైక్ నడుపుతూ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం గ్రామాల్లో ప్రచార రథంపై నుండి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పర్యటించిన గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. స్థానిక ఎన్నికల్లో నాకు గెలుపు ముఖ్యం కాదనీ, ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకూడదు అనేదే లక్ష్యం అన్నారు. గుడివాడ అంటే ఎన్టీఆర్ నియోజకవర్గమని గర్వంగా చెప్పుకునే స్థాయికి తిరిగి తీసుకువెళ్లడమే తన లక్ష్యమన్నారు.

పనిచేయని వ్యక్తులను తరిమికొట్టాలి

కూటమి పాలనలో అందరి సమన్వయంతో గ్రామాల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. గత రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని, ఈ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రతి అభివృద్ధి పనిలో కూటమి ప్రభుత్వ ముద్ర ఉందని, జీరో అయిపోయిన ప్రతిపక్షాలు ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నాయని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడే ప్రజలకు దూరంగా ఉన్నవారు, ఇప్పుడు ప్రజలకు తోడుగా ఎలా ఉంటారని ఎద్దేవా చేశారు. పని చేయని వ్యక్తులను తరిమికొట్టాలని, నిత్యం అందుబాటులో ఉండేవారికే ప్రజలు మద్దతివ్వాలని కోరారు.

నిడదవోలులో తుపాను దాటికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్రబృందం



నిడదవోలు (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ఖండవల్లిలో అర్నబ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న అరటి, వరి పంటలతోపాటు కూరగాయల సాగును కేంద్ర బృందం ఆదివారం పరిశీలించింది. తుపాను తీవ్రతపై స్థానిక రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర బృందంలో అధికారులు కొల్లు రేఖా రాణి, ఎస్వీ ఎస్పీ శర్మ అలోక్ జవహర్, రాకేష్ కుమార్ సింగ్, రాహుల్ కుమార్ రెడ్డి, పీడీలు దుర్గేష్, జీ వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీఓ ఆనందరావు, తహసీల్దార్ కూరెళ్ల నిరంజన్ తదితరులు ఉన్నారు.

జంగారెడ్డిగూడెంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఓటర్లు ఆయా పోలింగ్ బూత్లలో తమ ఓటు హక్కును వినియోగించున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు 20,633 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా.. 42.57 శాతం పోలింగ్ నమోదైంది. టీడీపీ చైర్పర్సన్ అభ్యర్థిని రొంగల అనూష స్థానిక ప్రతిభ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కె.వి రమణ, తహసీల్దార్ స్వీవ జోజి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు.

ప్రజా సంక్షేమమే ప్రాధాన్యం.. గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

●కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే నల్లమిల్లితో కలిసి మాజీ మంత్రి దేవినేని ఉమా విస్తృత ఎన్నికల ప్రచారం

●అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు అండగా నిలవాలి



అనపర్తి (చైతన్యరథం): ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తోందన్నారు. రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక చేయూత, యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల్లో కూడా అభివృద్ధికి కట్టుబడి పనిచేసే కూటమి నాయకత్వం ఉండాలని ఉమా స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా ముందుకు సాగాలంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తారని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన ఆయుధం

●కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గం సింగ్నగర్లోని వివేకానంద మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ, బొండా రవితేజ, బొండా సుజాత, బొండా జస్వంతి కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా, విజయవాడ నగరంలో స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 29 డివిజన్ల పరిధిలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎన్నికల సంఘం అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక వాలంటీర్లను ఏర్పాటు చేసి ఓటు వేసేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని, నిర్ణీత సమయానికి క్యూలో ఉన్నవారికి ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటు వేసే అవకాశం కల్పించారని తెలిపారు.

అన్ని స్థానాల్లో కూటమిదే విజయం : ఎమ్మెల్యే నసీర్

● అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం... ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు



గుంటూరు (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల పండుగ వాతావరణంలో గుంటూరు తూర్పు శాసనసభ్యులు, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్నారు. స్థానిక చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్లో ఆదివారం సామాన్య పౌరుడిలా క్యూలైన్లో నిలబడి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అన్ని స్థానాల్లో ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు. ఓటింగ్ సరళిని చూస్తుంటే అభివృద్ధి, సంక్షేమానికి ఓటర్లు పట్టం కడుతున్నట్లు స్పష్టంగా తెలిసిందన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి, నగర మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. కూటమి అందిస్తోన్న పాలన పట్ల ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందన్నారు. గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు స్థానిక సంస్థల్లో కూటమి గెలుపు అత్యంత కీలకమని చెప్పారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా శ్రమించి విజయాన్ని సుగమం చేశారని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి సహకరించిన అధికారులు, పోలీసులు, ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ఓటర్లను పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చేలా చేశాయని ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు.

కూటమి సీట్ల సర్దుబాటులో ఎలాంటి విభేదాలు లేవు : ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరంలో ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీలు ఒకే కుటుంబంలా పనిచేస్తున్నాయని, సీట్ల సర్దుబాటులో ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలంలో ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి చింతల వెంకటశివ అప్పారావుతో పాటు ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆరుగొలను గ్రామం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తొలుత ఆరుగొలను సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరుగొలను, కానుమోలు, పెరికీడు, బాపులపాడు, వీరవల్లి, కోడూరుపాడు, శోభనాద్రిపురం, రంగన్నగూడెం, సింగన్నగూడెం మీదుగా మల్లవల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నవంబరు 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించామని, ఒకేరోజు 11 నుంచి 12 గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమిలోని మూడు పార్టీలు ఎన్నికలకు ముందునుంచే ఐక్యంగా పనిచేస్తున్నాయని, సీట్ల సర్దుబాటులో ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో సీట్ల కేటాయింపుపై విభేదాలు ఉన్నట్లు వార్తలు వచ్చినప్పటికీ గన్నవరంలో మూడు పార్టీలు ఒకే కుటుంబంలా పనిచేశాయని చెప్పారు. గత తొమ్మిదేళ్లుగా సొంత కష్టార్జితాన్ని రాజకీయాల కోసం ఖర్చు చేస్తూ రాజీలేని పోరాటం చేస్తున్నానని యార్లగడ్డ తెలిపారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ



గుంటూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని పరిశీలించి, ఎన్నికల నిర్వహణపై అధికారులతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రశాంతమైన, సుహృద్భావ వాతావరణంలో జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలందరూ ఎన్నికల నిబంధనలను పాటిస్తూ శాంతియుత పోలింగ్‌కు సహకరించాలని సూచించారు.



ఓటు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత : డేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డులోని గొలుసు నాంచారమ్మ కొండలరావు మున్సిపల్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పురపాలక ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదివారం ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ తీర్పు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న నెట్టెం రఘురాం



జగ్గయ్యపేట (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సీతారాంపురం మండల పరిషత్ బాయ్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే పునాది అని, ప్రజల చేతిలో ఉన్న అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన శక్తి ఓటు హక్కు అని పేర్కొన్నారు. పట్టణ భవిష్యత్తు, అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రజల నిర్ణయం ఎంతో కీలకమని తెలిపారు. ఓటు వేయడం కేవలం ఒక ప్రక్రియగా భావించకుండా, ప్రతి పౌరుడు తన సామాజిక బాధ్యతగా గుర్తించాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఏపీలో ఖరీఫ్ సీజన్‌లో కొత్తగా 24 మండలాలు



ఆంధ్రప్రదేశ్‌లో కరవు మండలాలపై ప్రభఉత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఖరీఫ్‌లో 24 కరవు మండలాలను తాజాగా ప్రకటించింది. ఈ 24 మండలాల్లో 8 జిల్లాలో 12 తీవ్ర, 12 మధ్యస్థ కరవు మండలాలు ఉన్నాయని తెలిపారు. అక్కడ వెంనటే కరవు ఉపశమనానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ ఏడాది అక్టోబరు 1న ముందస్తుగా ప్రకటించిన 388 కరవు మండలాలకు కొత్తగా ప్రకటించిన 24 కరవు మండలాలు కలిపితే మొత్తం 412 కరవు మండలాలుగా లెక్క తేలింది. తాజాగా ప్రకటించిన కరువు మండలాల జాబితా ఇలా ఉంది. తాజాగా ప్రకటించిన జాబితాలో.. తీవ్ర కరవు మండలాలుగా మార్కాపురం జిల్లా రాచర్ల.. శ్రీసత్యసాయి జిల్లా రోళ్ల, అగలి, పెనుకొండ.. అనంతపురం జిల్లా రాయదుర్గం, పెద్దపప్పూరు.. కర్నూలు జిల్లాలో ఆస్పరి, నందవరం, ఆదోని-2, కోసిగి, మంత్రాలయం, కల్లూరు ఉన్నాయి. కరవు మధ్యస్థంగా ఉన్న మండలాల జాబితాలో.. కాకినాడ జిల్లాలో జగ్గంపేట.. ఏలూరు జిల్లాలో ద్వారకా తిరుమల, పెదపాడు, చాట్రాయి, నూజివీడు, ముసునూరు, ఏలూరు గ్రామీణ, ఆగిరిపల్లి.. కృష్ణా జిల్లాలో మచిలీపట్నం దక్షిణ.. కడప జిల్లా ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు ఉన్నాయి.

వర్షపాతం లోటు, పంటల సాగు విస్తీర్ణం తగ్గుదల ఆధారంగా గుర్తింపు

రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు 1న ముందస్తుగా 21 జిల్లాల్లో 388 కరవు మండలాల్ని ప్రకటించిన జాబితాలో 283 చోట్ల తీవ్రంగా, 105చోట్ల మధ్యస్థంగా ఉందని తెలిపిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఈ కరువు మండలాలను నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షపాతం లోటు, పంటల సాగు విస్తీర్ణం తగ్గుదల ఆధారంగా గుర్తించింది. ఈ మండలాల రైతులు రుణ సౌకర్యం పొందటానికి, సహాయక చర్యలకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం అక్టోబర్ 1న ముందస్తుగా 21 జిల్లాల్లో 388 కరవు మండలాల్ని ప్రకటించింది. ఈ మేరకు ఆయా మండలాల్లో రైతులకు రుణాల రీషెడ్యూల్‌తో పాటు కరవు నుంచి ఉపశమన చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షపాత లోటు, పొడి వాతావరణంతో పాటు సాగు విస్తీర్ణం, రిమోట్ సెన్సింగ్ ఇండెక్స్, తేమ, జలాశయాల్లో నీటినిల్వలు, భూగర్భజలం, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా కరవు మండలాల్ని ఎంపిక చేశారు. పల్నాడు, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని అన్ని మండలాల్ని కరవు ప్రాంతాలుగా గుర్తించారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని శారదా కాలనీ రోడ్డులో ఉన్న కొల్ఫింగ్ కన్వెన్షన్‌లో జీఎంసీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తన సతీమణి రత్న కుమారి, కుమారుడు నక్కా అఖిలేష్‌తో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే కీలకమని, ఎన్నికల సమయంలో ప్రజలు అన్ని అంశాలను నిశితంగా పరిశీలించి తమ నిర్ణయాన్ని ఓటు ద్వారా తెలియజేస్తారని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి ఓటు ఒక బలమైన పునాది అని ఆయన అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ అఖండ మెజారిటీతో విజయం సాధించి, మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటారనే పూర్తి విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి

● బాపట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు



బాపట్ల (చైతన్యరథం): నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు బాపట్ల మండలం మూలపాలెం జిల్లెళ్ళమూడి, గోపాపురం, పూండ్ల, మర్రిపూడి, ఈతేరు, చుండూరుపల్లి, గుడిపూడి, భర్తిపూడి, అప్పికట్ల గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ జెడ్పిటీసి కూటమి అభ్యర్థి చుక్క నర్మద, ఎంపిటీసి, ఎంపీపీ అభ్యర్థి మున్నం ఏడుకొండలురెడ్డి, అప్పికట్ల ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి బెజ్జం బాజీ, జిల్లెళ్ళమూడి ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి దండమూడి మరియమ్మ, పూండ్ల ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి మొద్దు సాంసోను, మర్రిపూడి ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి కాగిత లక్ష్మీ సుప్రజ, గుడిపూడి ఎంపీటీసీ సెగ్మెంట్ కూటమి అభ్యర్థి యంపరాల సుందరమ్మ, కూటమి పార్టీల నాయకులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజుతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజుకి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలోని రోడ్లన్నీ పసుపుమయంగా మారిపోయి, పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రజల నుంచి వస్తున్న ఈ అఖండ స్పందన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడకలా మారుతుందని స్పష్టం చేస్తోంది. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళు_న్న తమ నాయకుడిని చూసేందుకు, ఆయనతో మమేకం అయ్యేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న... ఓటింగ్ ప్రక్రియపై ఆరా



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్ధా వెంకన్న నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో విస్తృతంగా పర్యటిస్తూ వివిధ పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని నిశితంగా పరిశీలించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. పోలింగ్ పరిస్థితులు, ఓటింగ్ సరళి, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రతి డివిజన్‌లో పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌పై ప్రత్యేక నిఘా, ప్రతి పోలింగ్ కేంద్రంపై నిరంతర పర్యవేక్షణతో బుద్ధా వెంకన్న ఎన్నికల బరిలో తన రాజకీయ చురుకుదనాన్ని, నాయకత్వ పటిమను మరోసారి చాటుకున్నారు. ప్రజాక్షేత్రంలో నిరంతరం ఉంటూ, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ, పశ్చిమ నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న బుద్ధా వెంకన్న పర్యటన పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

కూటమి అభ్యర్థుల విజయం పల్లెల్లో మరింత ప్రగతి

● చిన్న పల్లెల్లోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమం



సర్వేపల్లి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం పల్లెల్లో మరింత ప్రగతి సాధించేందుకు దోహదపడుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం ఈదూరు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో ఎమ్మెల్యే సోమిరెడ్డి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేమేం చేస్తున్నామో చూడండి... వైసీపీ నేతల చరిత్రను గమనించి ఓటు విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. జెడ్పీటీసీ అభ్యర్థి జానా రజని, ఈదూరు, మండపం ఎంపీటీసీ సెగ్మెంట్ అభ్యర్థి వెంపులూరు మనోహర్‌ను సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కూటమి ప్రభుత్వంలో ఊరూరా అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తున్నాయి..కోట్లాది రూపాయలతో ప్రజలకు లబ్ధి చేకూరడమే గాక ప్రజలకు కోట్ల రూపాయల ప్రయోజనం చేకూరుతోంది. ఉదాహరణకు ఈదూరు సెగ్మెంట్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రూ.6.57 కోట్లు, తల్లికి వందనం రూ.1.24 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.1.95 కోట్లు, మత్స్యకారుల సేవలో రూ.22.66 లక్షలు, ఆటో డ్రైవర్లకు రూ.4.35 లక్షలు, ఫీజు రీయింబర్స్ మెంటు రూ.35.60 లక్షలు కలిపి రూ.10.41 కోట్ల మేర ప్రజలకు లబ్ధి జరిగింది. ఇక అభివృద్ధి పరంగానూ రూ.7 కోట్లకు పైగా విలువైన పనులు చేపట్టాం. రూ.3.60 కోట్లతో టీపీ గూడూరు–సాలిపేట రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రూ.36 లక్షలతో విలేజ్ హెల్త్ కేర్ సెంటర్, రూ.90 లక్షలతో సీసీ రోడ్లు, ఆర్వో ప్లాంట్లు రూ.70 లక్షలు, రూ.కోటితో త్రీఫేజ్ విద్యుత్ లైన్లు, రూ.6 లక్షలతో కల్వర్టు..ఇవిగాక సోలార్ లైట్లు తదితర పనులు చేశాం. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇవ్వడం ఒక్క చంద్రబాబు నాయుడికే సాధ్యం. మేం ఈ విధంగా ప్రజల కోసం పరితపిస్తుంటే వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఏం చేశారో అందరికీ తెలుసు. గోవా నుంచి కల్తీ మద్యం తెచ్చి అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న చరిత్ర మాది కాదు. విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులంటూ నకిలీ పత్రాలు తయారు చేయించడం, కేసులో ఇరుక్కున్నాక కోర్టులో ఫైళ్లు దొంగతనం చేయించలేదు. అక్రమ మైనింగ్‌తో పాటు అనేక పాపాలకు ఒడిగట్టి జైలుకు వెళ్లి రాలేదు...వందల కోట్లు కొల్లగొట్టలేదు. గ్రావెల్‌ను దొంగతనం చేసి విజిలెన్స్ కేసుల్లో ఇరుక్కుని రూ.62 కోట్లకు పైగా జరిమానా కట్టాల్సిన పరిస్థితి వచ్చే పనులను ఎప్పుడు చేయలేదు. ఇప్పుడు జాతీయ రహదారులు, సాగరమాల ప్రాజెక్టులు, రైల్వే వర్క్ లకు గ్రావెల్ తోలుకుంటుంటే మాత్రం రాద్ధాంతం చేస్తున్నారు. ఒక్క ట్రక్కు గ్రావెల్ తరలించినా సీనరేజి రూపంలో రూ.1700 వరకు చెల్లిస్తున్నారు. గతంలో రైతుల అవసరాల పేరుతో క్యూబిక్ మీటరుకు రూ.1 మాత్రమే చెల్లించి లేఅవుట్లకు అమ్ముకున్నారు. సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణకు రూ.50 కోట్లు మంజూరు చేయించాం...పన్నులన్నీ పోను నికరవిలువ రూ.36 కోట్లతో పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు. ఆర్థిక సంఘం నిధులు ఒక్క రూపాయి డైవర్ట్ కాకుండా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టి పల్లెల అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ప్రజలందరూ కూటమి పార్టీలకు జైకొడుతున్నారు. పులివెందుల లాంటి ప్రాంతాల్లోనే టీడీపీ, జనసేన, బీజేపీకి విశేష స్పందన లభిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు లెక్కకు మించి పాపాలు చేసిన వైసీపీకి ఇప్పుడు అనేక చోట్ల అభ్యర్థులే లేని పరిస్థితి. నవంబర్ 5వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధికి మరింత ఊతం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ప్రజా తిరస్కారంతో పులివెందులకే జగన్ పరిమితం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

● జగన్ అడుగుపెట్టినందువల్లే పులివెందులలో పరిస్థితులు అదుపుతప్పాయి

●రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్ జరిగింది



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ఏదో జరుగుతోందని.. ప్రపంచాన్ని నమ్మించేందుకు జగన్ పులివెందుల కేంద్రంగా రాజకీయ హింసను ప్రేరేపించడానికి ప్రయత్నించాడని, తన పాచికలు పారకపోవడంతో చివరకు ఓటు వేయనంటూ వెనుదిరిగాడని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన చిలకలూరిపేటలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. 35వ వార్డులోని బీ.ఆర్.ఐ.జీ హైస్కూల్లోని రెండో పోలింగ్ బూత్ లో ఓటు వేసిన అనంతరం, పోలింగ్ కేంద్రం బయట ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.

జగన్ అడుగుపెట్టినందునే పులివెందులలో పరిస్థితులు అదుపుతప్పాయి..

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్ ల సమర్థ నాయకత్వం, సమష్టి అభివృద్ధి, వారి సుపరిపాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారనేందుకు నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన పోలింగే నిదర్శమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడాన్ని భరించలేకే జగన్ తన పార్టీశ్రేణుల్ని, కిరాయి మూకల్ని రెచ్చగొట్టి, పులివెందులలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించాడన్నారు. జగన్ అడుగుపెట్టినందునే పులివెందులలో పరిస్థితులు అదుపుతప్పాయని, ఓటేయడానికి కూడా యుద్ధానికి వచ్చినట్టుగా వచ్చి చివరకు ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగాడన్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి అధికారులు, పోలీసుల్ని దోషులుగా చిత్రీకరిస్తూ, ఓటర్లను భయపెట్టి, పోలింగ్ ను అడ్డుకునేందుకు వైసీపీ అధినేత ప్రయత్నించాడని ప్రత్తిపాటి ఆరోపించారు.

నాడు గెలుపుకోసం జగన్ సృష్టించిన రాజకీయ హింస.. ఎన్నికల చరిత్రకే మాయని మచ్చ

2021లో టీడీపీ నాయకుల్ని అక్రమంగా అరెస్ట్ చేశారని, చిలకలూరిపేటలో వారు మద్యం బాటిళ్లు వాహనాల్లో పెట్టి, ఓటర్లకు మద్యం, డబ్బులు పంచుతున్నారని తప్పుడు కేసులు పెట్టించి అరెస్ట్ లు చేయించారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. గెలుపుకోసం అధికారంలో ఉన్నప్పుడ జగన్ సృష్టించిర రాజకీయ హింస రాష్ట్ర ఎన్నికల చరిత్రకే మాయని మచ్చగా మిగిలిందన్నారు.

పులివెందులలో ఓటమి భయంతోనే జగన్ మోహన్ రెడ్డి డ్రామాలు

●నాలుగు దశాబ్దాల వైఎస్సార్ కుటుంబ రాజకీయ ఆధిపత్యానికి ప్రజలు చరమగీతం పాడుతున్నారు

●వాహనాల దహనం ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

● వీడియోలు, పెన్‌డ్రైవ్‌లతో రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): పులివెందులలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ, అక్కడ ఏదో పెద్ద అవాంఛనీయ సంఘటన జరిగినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సరికాదు. పులివెందులలో తమ రాజకీయ ఆధిపత్యం తగ్గిపోతోందనే భయం, ఓటమి ఆందోళనతోనే జగన్ మోహన్ రెడ్డి ఈ విధమైన రాజకీయ డ్రామాలకు తెరతీశారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చి రామ్ ప్రసాద్ విమర్శించారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన సీనియర్ నాయకులమంతా కలిసి ఎన్నికల సంఘాన్ని కలిసి, ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న ఘటనలకు సంబంధించిన వీడియోలు, ఇతర ఆధారాలను పెన్‌డ్రైవ్‌ల రూపంలో అందజేశాం. జరిగిన ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరాం. వాహనాల దహనం ఘటనలో అనేక అనుమానాలు ఉన్నాయి. అక్కడ ట్రాక్టర్లు, కార్లు, ఇతర వాహనాలు ఎందుకు ఉన్నాయి? వాటిని ఎవరు అక్కడికి తీసుకొచ్చారు? ఎవరు తగలబెట్టారు? వాహనాలు కాలిపోతుంటే వాటి యజమానులు, డ్రైవర్లు ఎక్కడ ఉన్నారు? మంటలను ఆర్పేందుకు తగిన ఏర్పాట్లు ఎందుకు లేవు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రావాలి. ఈ ఘటన వెనుక వాస్తవాలను వెలికితీసేందుకు నిష్పక్షపాతంగా విచారణ జరగాలి.

రాజకీయ పునాదులు కదులుతున్నాయనే ఆందోళన జగన్

జాతీయ మీడియాను తీసుకొచ్చి, తమకు అనుకూలంగా వార్తలు రాయలేదని వారిపైనే విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం? మీడియా ప్రతినిధులు అక్కడికి వచ్చింది వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే. జరిగినదాన్ని జరిగినట్లుగా చూపించడం మీడియా బాధ్యత. తమకు అనుకూలంగా వార్తలు రాయలేదని మీడియాను అవమానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. నాలుగు దశాబ్దాలుగా వైఎస్సార్ కుటుంబం పులివెందులలో నిర్మించుకున్న రాజకీయ ఆధిపత్యానికి ఇప్పుడు గండి పడుతోంది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసే పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ కుటుంబ రాజకీయ పునాదులు కదులుతున్నాయనే ఆందోళన జగన్ మోహన్ రెడ్డిలో స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో రిగ్గింగ్, దొంగ ఓట్లు, ఓట్ల తారుమారు వంటి అక్రమాలకు అవకాశం ఉండేదన్న ఆరోపణలు ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థల పర్యవేక్షణలో సాగుతున్న ఎన్నికల ప్రక్రియలో చెల్లుబాటు కావడం లేదు. అందుకే ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలను వివాదాస్పదం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 87 మున్సిపాలిటీల్లో ఎన్నికల రాజకీయాలు జరుగుతుంటే, జగన్ మోహన్ రెడ్డి మాత్రం పులివెందుల చుట్టూనే తన రాజకీయ ప్రచారాన్ని పరిమితం చేసుకోవడం ఆయన రాజకీయ పరిస్థితికి అద్దం పడుతోంది. రాష్ట్ర ప్రజల సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడాల్సిన నాయకుడు తన కుటుంబ రాజకీయ ఆధిపత్యం గురించే ఆలోచించడం విచారకరం.

ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అడ్డుకోలేరు

ప్రజలు ఎప్పుడైతే తమ ఓటు హక్కుపై నమ్మకంతో స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వస్తారో, ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా ఓటు వేస్తారో, అప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అడ్డుకోలేరు. ప్రజల చైతన్యం ముందు ఎలాంటి రాజకీయ దౌర్జన్యాలు, బెదిరింపులు పనిచేయవు. జగన్ మోహన్ రెడ్డికి ఒకటే విషయం స్పష్టం చేస్తున్నాను. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదు. ప్రజల విశ్వాసమే నాయకుడికి అసలైన బలం. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి. ప్రస్తుత రాజకీయ పరిణామాలను చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

వార్ వన్ సైడే... ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం (చైతన్యరథం): మార్కాపురం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వారి మాతృమూర్తి నారాయణమ్మతో కలసి మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌లోని వెంకటేశ్వర పాఠశాల 37/1 పోలింగ్ స్టేషన్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో వార్ వన్‌సైడేనని అనుకున్నట్టే మార్కాపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అనుకూలంగా ఓటింగ్ సరళి సాగుతోందని, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శ్రీవక్కలగడ్డ మల్లికార్జున మరియు 40 మంది కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు ఘనవిజయం సాధించబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించబోతున్నారని అన్నారు.

చెప్పాం! చేస్తున్నాం!!

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని రాంనగర్ 2వ లైన్ మున్సిపల్ హై స్కూల్ నందు కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, తన సతీమణి నాగ సత్యలత, వారి కుమార్తెలతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జనార్దన్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నోరు అదుపులో పెట్టుకో! అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

●మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఫైర్!



పుట్టపర్తి (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. పుట్టపర్తి అభివృద్ధి గురించి మాట్లాడే ముందు గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న సమయంలో నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వ్యక్తిగత విమర్శలు, ఆరోపణలు చేయడం కాదని, అభివృద్ధి పనులపై ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని స్పష్టం చేశారు. పుట్టపర్తిలో ఒక్క తారు రోడ్డు అయినా వేశావా? కనీసం తట్టెడు మట్టి అయినా పోశావా? ఒక్క గుంత అయినా పూడ్చావా? ఒక్క కాలువ నిర్మించావా? ఒక్క బోరు అయినా వేయించావా? ప్రజలకు ఉపయోగపడే ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేపట్టావా? అంటూ మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. పుట్టపర్తి అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు.

90 శాతం సీసీ రోడ్లు నా హయాంలోనే నిర్మించాం

తన హయాంలో పుట్టపర్తి, నల్లమాడ ప్రాంతాల్లో 90 శాతానికి పైగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో 80 శాతానికి పైగా రహదారుల నిర్మాణం చేపట్టామని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్ల సౌకర్యం కల్పించామని వివరించారు. అదేవిధంగా ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు పలు నీటి పథకాలను తీసుకొచ్చామని, నియోజకవర్గంలో దాదాపు 90 శాతం ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు తన హయాంలోనే చేపట్టినట్లు గుర్తుచేశారు.

రూ.115 కోట్ల తాగునీటి ప్రాజెక్టు ఎందుకు నిలిచిపోయింది?

ఓడీసీ ప్రాంతంలోని మూడు మండలాల ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.115 కోట్లతో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టుపై మాజీ మంత్రి ప్రశ్నలు సంధించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తయి పనులు కూడా ప్రారంభమైనప్పటికీ అనంతరం పనులు ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్నించారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోవడానికి కారణాలేమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రూ.135 కోట్ల పుట్టపర్తి తాగునీటి పథకం ఏమైంది?

పుట్టపర్తి పట్టణ ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో రూ.135 కోట్లతో తీసుకొచ్చిన తాగునీటి పథకం పరిస్థితి ఏమిటని నిలదీశారు. మెగా సంస్థ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమైనప్పటికీ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

చిత్రావతి అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయి?

పుట్టపర్తి పట్టణానికి ప్రత్యేక గుర్తింపునిచ్చే చిత్రావతి నది సుందరీకరణ విషయంలోనూ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. చిత్రావతి బ్యూటిఫికేషన్ కోసం రూ.5 కోట్లు, రీగ్రేడేషన్ కోసం రూ.2 కోట్లు, కల్చరల్ సెంటర్ నిర్మాణానికి రూ.2 కోట్లు, స్టేడియం అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయించినప్పటికీ ఆయా పనులు ఎందుకు పూర్తికాలేదని ప్రశ్నించారు. పుట్టపర్తిలో పది ఎకరాల విస్తీర్ణంలో భారీ స్టేడియం నిర్మిస్తామని ప్రకటనలు చేయడం మాత్రమే సరిపోదని, ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారా? అవసరమైన నిధులు కేటాయించారా? స్థలాన్ని పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాతంగా ఎన్నికలు : మంత్రి టీజీ భరత్



కర్నూలు (చైతన్యరథం): కర్నూలులోని టంగుటూరి ప్రకాశం పంతులు స్కూల్‌లో మంత్రి టీజీ భరత్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలులో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరుగుతోందని మంత్రి తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారంటూ ప్రశంసించారు. చిన్నచిన్న అవాంఛనీయ ఘటనలకు వైసీపీ నాయకులే కారణమని ఆరోపించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. 'పోలింగ్ కేంద్రాల్లో రౌడీషీటర్లను ఏజెంట్లుగా కూర్చోబెట్టి ఓటర్లను భయపెట్టేందుకు వైఎస్ఆర్‌సీపీ ప్రయత్నిస్తోంది. మరోవైపు నిబంధనలు పాటించకుండా ఆ పార్టీ నేతలు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు అందరికీ సమానమే. వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలి' అని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నాయకుల రెచ్చగొట్టే చర్యలను కూటమి కార్యకర్తలు ఎంతో సహనంతో ఎదుర్కొంటున్నారని మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. కర్నూలులో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లకు అవగాహన కల్పించామన్నారు. 'ప్రతి ఓటరూ ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కర్నూలులో 55 నుంచి 60 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నాం. ప్రజలంతా ఎన్నికల సరళిని గమనిస్తున్నారు. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి. ప్రజల తీర్పే అంతిమం' అని ఆయన వెల్లడించారు.

ప్రజాస్వామ్యానికి ప్రమాదకారిగా జగన్‌రెడ్డి : యం. ఉమేష్‌రావు



అమరావతి (చైతన్యరథం): భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తన అనుమతి లేకుండా అనుభవించడాన్ని ఏమాత్రం సహించలేని వైసీపీ అధినేత జగన్ రెడ్డి... ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకారి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి మరియు బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు ఆరోపించారు. తన తాత రాజారెడ్డి ఫ్యాక్షన్ దాడులతో, దౌర్జన్యాలతో అత్యంత కిరాతకంగా నరమేధం సృష్టించి, పులివెందుల ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకొని గత ఐదు దశాబ్దాలుగా పవిత్రమైన ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ, ఏకగ్రీవాలతో తమ సంధింటి పెత్తనం సాగించిన సొంత గడ్డపై, ప్రజా చైతన్యం కలిగించిన ఉత్సాహంతో నేడు తన సొంత నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల సరళి చూసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పడుతున్న పాట్లు చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

పోలీసులు పక్షపాతం చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున వైకాపా నాయకులు పోలింగ్ కేంద్రానికి చేరుకోవడంతో టీడీపీ నేతలు ఆగ్రహానికి లోనయ్యారు. ఈ తరుణంలో ఇరు పార్టీల మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి వారిని చెదరగొట్టారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలోనే పార్టీ నేతలు ఉండాలని సూచించారు.

అనంతపురంలో పోలీసులపై రెచ్చిపోయిన వైసీపీ నేతలు



అనంతపురం (చైతన్యరథం): అనంతపురం నగరం 31వ డివిజన్ పరిధిలో వైసీపీ నేతలు పోలీసులపై రెచ్చిపోయారు. పోలింగ్ కేంద్రం వద్దకు తమను అనుమతించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి చెందిన మహిళలు రోడ్డుపై బైఠాయించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ



హిందూపురం (చైతన్యరథం): ఏపీలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సతీమణి వసుంధరతో కలిసి శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం చౌడేశ్వరికాలనీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అనంతరం బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమానికి, మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పులివెందులలో వైసీపీని జనం మడత పెడుతున్నారు... మంత్రి పయ్యావుల మండిపాటు



ఉరవకొండ (చైతన్యరథం): పులివెందులలో వైసీపీని ప్రజలు మడతపెట్టారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మీడియా సమావేశంలో పయ్యావుల మాట్లాడుతూ జగన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడం జగన్కు ఇష్టం లేదని చెప్పారు. పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తుంటే జగన్ చూడలేకపోయారన్నారు. దాదాపు ఐదు దశాబ్దాల తరవాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తున్నారని చెప్పారు. ఆడ, మగ బయటకు వచ్చి పండుగలా ఓటింగ్ జరుగుతోందని చెప్పారు. అది చూసి బెంగళూరు నుండి వచ్చిన జగన్ రావడంతోనే ర్యాలీగా వచ్చారని ఆరోపించారు. ఓటింగ్ స్వేచ్ఛగా జరిగితే పులివెందులలో వైసీపీ పునాదులు కదులుతాయని జగన్ భయపడుతున్నారని అన్నారు. జగన్ రాజకీయ డ్రామాలు ఆపాలని చెప్పారు. జగన్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని వ్యాఖ్యానించారు. జగన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా చొక్కా మడతపెట్టారని అప్పుడు అధికారం పోయిందన్నారు. ఇప్పుడు చొక్కా మడతపెడితే పులివెందులలో ఆ పార్టీనే మడతపెడుతున్నారని అన్నారు. ఒకప్పుడు జగన్ ఎదురుపడితే భయపడిన ప్రజలు ఇప్పుడు ఆయన కాన్వాయ్‌కి ఎదురుగా వెళ్లి ప్రశ్నిస్తున్నారని చెప్పారు.

పెళ్లి దుస్తుల్లోనే వచ్చి ఓటు హక్కు వినియోగం

● శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలో ఓ ఆసక్తికరమైన సన్నివేశం



పుట్టపర్తి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జరుగుతున్న పురపాలక ఎన్నికల పోలింగ్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఓ ఆసక్తికరమైన, ఆదర్శవంతమైన సన్నివేశం చోటుచేసుకుంది. జీవితంలో అత్యంత ప్రధానమైన ఘట్టమైన వివాహం జరిగిన కొద్ది గంటల్లోనే నవ దంపతులు తమ పౌర బాధ్యతను చాటుకున్నారు. పెళ్లి పీటల మీద నుంచి ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వివాహ వస్త్రాలు, తలంబ్రాల కళ్యాణ వేషధారణతోనే స్థానిక పోలింగ్ కేంద్రానికి నేరుగా చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెళ్లి బట్టలతో పోలింగ్ బూత్లోకి అడుగుపెట్టిన ఈ వధూవరులను చూసి అక్కడున్న ఎన్నికల అధికారులు, తోటి ఓటర్లు ఆశ్చర్యం తో పాటు అభినందనలు తెలిపారు.

పోలింగ్ ప్రక్రియ పూర్తి చేసుకున్న అనంతరం వారు తమ వేలికి వేసిన సిరా గుర్తును గర్వంగా ప్రదర్శిస్తూ నిలబడ్డారు. ఈ సందర్భంగా నవ దంపతులు మాట్లాడుతూ.. ఎంత ముఖ్యమైన శుభకార్యాలు, పనులు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడిగా ఓటు హక్కును వినియోగించుకోవడం మొదటి కర్తవ్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటింగ్లో ఉత్సాహంగా పాల్గొని స్థానిక పాలనను పటిష్టం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరి బాధ్యతాయుత వైఖరిని పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న అధికారులు, ప్రజలు విశేషంగా ప్రశంసించగా, దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి.



దీపావళి వేడుకల్లో 'దివాలీ ఫరెవర్' స్టాంపులు

రెండు కోట్ల స్టాంపులను విడుదల చేసిన అమెరికా పోస్టల్ సర్వీస్

వాషింగ్టన్:

భారతీయులకు అత్యంత పవిత్రమైన దీపావళి పండగను పురస్కరించు కుని యూఎస్ పోస్టల్ సర్వీస్ (USPS) దాదాపు 2 కోట్ల 'దివాలీ ఫరెవర్' స్టాంపు లను ముద్రించింది. భారతీయ సమాజం నుంచి వస్తున్న విజ్ఞప్తులు, మొదట విడుదల చేసిన స్టాంప్‌కి వచ్చిన ప్రజాదరణను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు కోట్ల స్టాంపులను విడుదల చేసింది. ఈ స్టాంపులో ఊదా రంగు (purple) నేపథ్యంలో హ్యూస్టన్‌కు చెందిన కళాకారిణి సంగీత భూతడ రూపొందించిన శక్తివంతమైన ముగ్గు డిజైన్ ఉంది. దాదాపు 30 ఏళ్లుగా ముగ్గులు వేస్తున్న భూతడ ఈ కళాఖండాన్ని రూపొందించడానికి పిండి ఆధారిత రంగుల పొడి, రంగు ఇసుక ఉపయోగించిందని యూఎస్‌పీఎస్ తెలిపింది. దీపావళి పండుగకు ఉన్న ప్రాముఖ్యత కారణంగానే ఎరుపు, నారింజ వంటి ప్రకాశవంతమైన రంగులను ఎంచుకున్నట్లు భూతడ చెప్పారు. ఈ స్టాంపులను పోస్ట్ ఆఫీసుల్లో, ఆన్‌లైన్‌లో 20 స్టాంపుల షీట్ల రూపంలో విక్రయిస్తున్నారు.




వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంలో (ఇండియన్ ఎంబసీ) రంగురంగుల రంగవల్లి (ముగ్గు) డిజైన్‌తో కూడిన ఈ స్టాంపును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూఎస్ పోస్టల్ సర్వీస్ వైస్ ప్రెసిడెంట్ సాహిబానీ గంభీర్ మాట్లాడుతూ... రెండో స్టాంపును రూపొందించాలని భారతీయ సమాజం నుంచి చాలా విజ్ఞప్తులు వచ్చాయని తెలిపారు. మొదటి స్టాంప్ లాగే ఇది కూడా చాలా ఆదరణ పొందుతుందని తాము ప్రగాఢ విశ్వాసంతో వున్నామన్నారు. అందుకే కొంచెం ఎక్కువ పరిమాణంలోనే స్టాంపును ముద్రించామన్నారు. యూఎస్‌పీఎస్ దీపావళి సందర్భంగా విడుదల చేసిన రెండో స్టాంపు మాత్రమే ఇది. మొదటి స్టాంపును 2016లో విడుదల చేశారు. అది మిలియన్ల కొద్దీ అమ్ముడై భారతీయ సమాజంలో విశేష ఆదరణ పొందిందని గంభీర్ చెప్పారు. స్టాంపుల సేకరణకర్తలు (Stamp collectors) కూడా ఈ కొత్త స్టాంపును కొనుగోలు చేస్తారని భావిస్తున్నారు.

ఇక.. అమెరికాలోని భారతీయులు అమెరికానే తమ సొంత నివాసంగా భావిస్తున్నారని, భారతీయ అమెరికన్లు దీపావళిని చాలా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారని అమెరికాలో భారత రాయబారి వినయ్‌మోహన్ క్వాత్రా అన్నారు. భారతీయ అమెరికన్లు సమాజాన్ని అనుసంధానిచ్చే వ్యక్తులు అని, అందుకే యూఎస్‌కి, భారత్‌కి మధ్య వారు సజీవ వారధిగా వుంటారన్నారు. భారతీయ అమెరికన్ డయాస్పోరా, విస్తృత అమెరికన్ ప్రజలతో భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడానికి ఈ స్టాంపు ఒక చక్కని అవకాశమని అభివర్ణించారు.

'టామా' ఆధ్వర్యంలో 15న చెస్ టోర్నమెంటు

అట్లాంటా (అమెరికా): అట్లాంటా తెలుగు సంఘం (TAMA) తన 45వ వార్షికోత్సవం సందర్భంగా అట్లాంటా వాసుల కోసం చెస్ టోర్నమెంటు నిర్వహించేందుకు ముందుకొచ్చింది. ఈ నెల 15వ తేదీన సెకండ్ అండ్ ఫైనల్ టోర్నీ నిర్వహించనుంది. ఆ రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు Desana Middle school three-round swiss system వేదికగా చదరంగ పోటీలు G/25 d5 (త్రీ-రౌండ్ స్విస్ సిస్టమ్ ఫార్మాట్‌లో జరుగుతాయి. వివిధ వయసులు, ప్రతిభ ఆధారంగా ప్రత్యేక విభాగాలు కేటాయించారు.



రేటెడ్: U500, U1000, U1500 (ప్రస్తుత USCF మెంబర్‌షిప్ తప్పనిసరి).

అన్‌రేటెడ్: అన్‌రేటెడ్, U-3, 4-5, 6-12, పెద్దలు.

నలుగురికంటే తక్కువ ఆటగాళ్లు ఉంటే సెక్షన్లు కలపడం లేదా రద్దు చేయడం చేస్తారు. ప్రతి విభాగంలోనూ ప్రతిభ కనబరిచిన విజేతలకు ఆకర్షణీయమైన ట్రోఫీలు ప్రదానం చేస్తారు. రిజిస్ట్రేషన్ కోసం www.tama.org/chess వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ఫీజు వివరాలిలా... టామా సభ్యులకు: $30, సభ్యులు కానివారికి: $35గా నిర్వాహకులు నిర్ణయించారు.

ఈ టోర్నీ విజయవంతానికి టామా అధ్యక్షురాలు సునీత పొట్నూరు, స్పోర్ట్స్-యూత్ సెక్రటరీ హరికృష్ణ అద్దంకి, చైర్మన్ మధుకర్ యార్లగడ్డలతో పాటు కార్యవర్గ సభ్యులు కృషి చేస్తున్నారు. పిల్లల్లో ఏకాగ్రతతో పాటు ఆలోచనా శక్తి పెంపొందించే ఈ అద్భుతమైన పోటీలో తెలుగు వారందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. మరిన్ని వివరాల కోసం ప్రెసిడెంట్ సునీతా పొట్నూరి (404) 988-9429, స్పోర్ట్స్ సెక్రెటరీ హరికృష్ణ అద్దంకి (470) 263-5228, చైర్మన్ మధుకర్ యార్లగడ్డ (913) 609-3563 నెంబర్లలో సంప్రదించవచ్చు.

ఆల్బనీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో 14న

దసరా-దీపావళి వేడుకలు

న్యూయార్క్: ఆల్బనీ తెలుగు సంఘం (ATA) ఆధ్వర్యంలో దసరా- దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు 450 ALBANY SHANKER RD, ALBANY, NY 12211 వేదికగా వేడుకలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు ప్రకటించారు.

హాజరయ్యే సెలబ్రెటీలు వీరే..
అరియానా గ్లోరీ (స్పెషల్ గెస్ట్)
హర్షిత యార్లగడ్డ (INDIAN IDOL FAME)
4legs కిరణ్ (Special Acts)

మరోవైపు నవంబరు 12 వరకు అయితే.. ఆన్‌లైన్ ప్రైజ్ early bird memberకి 12 డాలర్లు, early bird non member అయితే 15 డాలర్లుగా నిర్ణయించారు. పిల్లలకు పూర్తి ఉచితం అని నిర్వాహకులు ప్రకటించారు. ప్రెసిడెంట్ కిశోర్ కుప్పిరెడ్డి సారధ్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రదీప్ ముచెలి, నరేశ్ సామ, శ్రీకాంత్ బొమ్మ, మహేష్ అవధూత, సరిత పోల, కరుణ దాసరి, కిషన్ జమ్ముల, రవి చిర్రా, మనోహర్ గుడికందుల, చైతన్య వేములపల్లి, తనోజ్ నూతక్కి, వంశీ నీల సహకరిస్తున్నారు.







జెడ్డాలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు

జెడ్డా: భారతదేశ ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో 'జాతీయ ఐక్యతా దినోత్సవం' (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కాన్సుల్ జనరల్ ఫహద్ సూరి కాన్సులేట్ అధికారులతో కలిసి జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతలను కాపాడేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అధికారులు ఈ వేదికగా ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ సమైక్యత, సమగ్రతలను పరిరక్షించడంలో వల్లభ్‌భాయ్ పటేల్ సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను ఏకం చేసి భారతదేశ ఐక్యతకు పటిష్టమైన పునాదులు వేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని వక్తలు గుర్తు చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతల పట్ల ప్రతి పౌరుడికి బాధ్యత ఉందనే సందేశాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవం చాటిచెప్తోంది. ఈ కార్యక్రమం ద్వారా భారత కాన్సులేట్ అధికారులు జాతి ఐక్యతను కాపాడటంలో తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నారు.

ప్రాచీన కాలం నుంచి నేటి వరకు బౌద్ధం

భారత కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో సదస్సు... అమెరికా నలుమూలల నుంచి హాజరైన ప్రముఖులు

న్యూయార్క్: న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో 'ప్రాచీన కాలం నుంచి నేటి వరకు బౌద్ధం' అంశంపై సదస్సు నిర్వహించారు. భారతదేశం నుంచి బౌద్ధ మతం ప్రపంచవ్యాప్తంగా ఎలా విస్తరించిందో కూలంకషంగా చర్చించారు. రాయబారి వినయ్ క్వాత్రా... 'భారతదేశం తన బౌద్ధ వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి ఇటీవల చేపట్టిన ప్రయత్నాలను ప్రముఖంగా ప్రస్తావించారు. బౌద్ధ అధ్యయనాల్లో భారత్-అమెరికా మధ్య మరింత సహకారానికి గల అవకాశాలను వివరించారు. గ్యేత్రుల్ జిగ్మే రిన్పోచే మాట్లాడుతూ బుద్ధుని బోధనలు మనస్సులో అంతర్గత పరివర్తనపై దృష్టి సారిస్తాయన్నారు. యేల్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ సోనమ్ కచ్రు, మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ సీనియర్ క్యూరేటర్ అయిన మిస్టర్ జాన్ గై మాట్లాడుతూ సంస్కృతం, బౌద్ధ కళ ద్వారా ఆసియా అంతటా బౌద్ధమతం వ్యాప్తి చెందడంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ డేవిడ్ కిట్టే, ప్రొఫెసర్ పాల్ హ్యాకెట్, బౌద్ధమత అధ్యయనం, ప్రచారాన్ని కృత్రిమ మేధస్సు ఏ విధంగా మారుస్తోందనే దానిపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కళాకారులు ఓరి కారినో, మెహో స్కాల్జ్ది యెషి దోర్జీ, బౌద్ధ భావనల నుంచి ప్రేరణ పొందిన తమ 'మెరిట్ జనరేటర్' అనే ఆర్ట్ ఇన్‌స్టాలేషన్, డిజిటల్ 'థాంకా ఆర్ట్'ను ప్రదర్శించారు. హాజరైన వారికి, సహకరించిన వారికి కాన్సుల్ జనరల్ బినయ్ ఎస్.ప్రధాన్ ధన్యవాదాలు తెలిపారు.



తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ ఆధ్వర్యంలో

జనవరి 9న సంక్రాంతి సంబరాలు

బోస్టన్: తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. తెలుగు ప్రజలందరూ తమ కుటుంబీకులు, స్నేహితులతో హాజరయ్యేందుకు నిర్వాహ కులు తేదీ, వేదికను ముందుగానే ప్రకటించారు. 'సంక్రాంతి సంబరాలు' వచ్చే ఏడాది జనవరి 9న Bellingham High school 60, Blackstone st, Bellingham, MA 02019 వేదికగా జరగనున్నాయి. మరిన్ని వివరాలకు cultural@tagb.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని నిర్వాహకులు కోరారు.



మాక్ పార్లమెంట్‌లోనైనా ప్రధాని అవ్వండి

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ అగ్రనేత, వ్యంగ్యాస్త్రాలు





లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ అగ్రనేత, వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాహుల్ గాంధీ నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. ప్రధానమంత్రి కావాలన్న కోరిక ఉంటే జీవితాంతం మాక్ పార్లమెంట్‌లోనే ఉండాలని, దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం మాత్రం రాదని వ్యాఖ్యానించారు. ఆదివారం చండీగఢ్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ జీ.. మీరు ప్రధానమంత్రి కావాలనుకుంటే జీవితాంతం మీ మాక్ పార్లమెంట్‌లోనే ఉండండి. అక్కడ మీరు ప్రధానమంత్రి కావచ్చు. కానీ దేశానికి ప్రధానమంత్రి అయ్యే అవకాశం మాత్రం మీకు రాదు' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. అంతకుముందు ఢిల్లీలో జరిగిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ప్రతిపక్ష కూటమి నేతలు పాల్గొనడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ సభకు అధ్యక్షత వహించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో పాటు పలు ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రతిపక్షాలు తమ నిరసనను ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తం చేశాయి.





మాకు మేమే.. మీకు మీరే!

మమతకు స్పష్టం చేసిన కాక్రోచ్ జనతా పారీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొనబోమని, తాము తటస్థంగా ఉంటామని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. తమ సంస్థ గుర్తింపును కాపాడుకోవడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు. ఇండియా కూటమి చేపట్టిన ర్యాలీలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీని దీప్కే కలిశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఇటీవలే జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సీజేపీ ఆందోళనలకు మద్దతు ఇచ్చినందుకు మమతకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అలాగే తమ పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను పోలీసులు అరెస్టు చేసినపుడు కూడా మమత తమ వెంట ఉన్నారని తెలిపారు. రామ్ లీలా మైదానంలో ఇండియా కూటమి చేస్తున్న ర్యాలీపై మాట్లాడుతూ ర్యాలీకి మద్దతు తెలుపుతున్నామని దీప్కే వెల్లడించారు. అయితే, ఆ ప్రదర్శనలో తాము పాల్గొనబోమని చెప్పారు. 'సీజేపీ అనేది ఒక స్వతంత్ర సంస్థ. మేము మా గుర్తింపును కాపాడుకోవాలనుకుంటున్నాం. అదే సమయంలో ఇండియా కూటమి ర్యాలీకి మేము మద్దతు తెలుపుతున్నాం. అంతేకాకుండా ఓట్ చోరీపై పోరాడే ఏ పార్టీకైనా మేము మద్దతు ఇస్తాం' అని దీప్కే వ్యాఖ్యానించారు.

దీప్కేపై మమత ప్రశంసలు

ఎన్నికల సంఘం, సర్ అక్రమాలపై అభిజీత్ దీప్కే, సీజేపీ నేతలు చేస్తున్న పోరాటం అభినందనీయమని మమతా బెనర్జీ అన్నారు. మీడియాతో ఆమె మాట్లాడారు. ఇండియా కూటమి ర్యాలీకి సీజేపీ నేతలు వారి పూర్తి మద్దతు తెలిపారని, ఆ ర్యాలీకి సంఘీభావం ప్రకటించారని ఆమె వెల్లడించారు. వారిని చూస్తే తనకు గర్వంగా ఉందన్నారు. ప్రస్తుత ఉద్యమానికి వారే మార్గదర్శకులు, వ్యవస్థాపకులు అని కొనియాడారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా పట్టు వదలకుండా పోరాడుతున్నారని చెప్పారు. బెంగాల్‌లోనూ అలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు బెంగాల్‌కు రావాలని వారిని ఆమె ఆహ్వానించారు.

మేకిన్ ఇండియాపై పీఎం మోదీ ఫోకస్

నార్తర్న్ బుల్లెట్ ట్రెయిన్ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం



నార్తర్న్ బుల్లెట్ ట్రెయిన్ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుతో ఉత్తర భారతంలో రైలు ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. ఈ కారిడార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఆమోదం తెలిపారని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వారణాసి, న్యూఢిల్లీ మధ్య వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ సర్వీసెస్‌కు వారణాసిలో వైష్ణవ్ పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్తర భారతంలో హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్‌తో నగరాలు మరింత దగ్గరవుతాయని ఆయన అన్నారు. అంతేకాకుండా ఢిల్లీ నుంచి ఆగ్రాకు కేవలం 59 నిమిషాల్లోనే ప్రయాణించవచ్చని తెలిపారు. నార్తర్న్ బుల్లెట్ ట్రెయిన్ కారిడార్‌తో చాలా మంది జీవితాలు మారిపోతాయన్నారు. యువత, మధ్యఆదాయం ఉన్నవారు, చేతివృత్తుల వారి జీవితాలు మారిపోతాయని మంత్రి పేర్కొన్నారు.

నార్తర్న్ ఇండియా బుల్లెట్ ట్రెయిన్ కారిడార్ ప్రాజెక్టులో మేకిన్ ఇండియాపై ఫోకస్ పెట్టామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పిల్లర్ల నుంచి ఇనుప దూలాల వరకు అన్నీ దేశంలో తయారైన వాటినే ఆ ప్రాజెక్టులో వాడతామని ఆయన చెప్పారు. అంతేకాకుండా లోకల్ ఇంజినీరింగ్, స్థానిక కార్మికులతోనే ఆ కారిడార్ నిర్మిస్తామన్నారు. ఈ కారిడార్‌తో మేజర్ హబ్‌లను కలపడంతో పాటు ఢిల్లీ-లక్నో మధ్య ప్రయాణ సమయం కూడా తగ్గుతుందన్నారు. అంతేకాకుండా కనెక్టివిటీని వారణాసి, తూర్పు ప్రాంతాల వరకు విస్తరిస్తామని వెల్లడించారు.

ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ : ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేల రాజీనామా

పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలింది. 2027 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ తొలి విడత అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన మరుసటి రోజే ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యేలు హర్మీత్ సింగ్ పఠాన్‌మాజ్రా, చేతన్ సింగ్ జౌరామాజ్రా రాజీనామా చేస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పటియాలా జిల్లాలోని సనౌర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హర్మీత్ సింగ్ పఠాన్‌మాజ్రా, సమానా నియోజకవర్గ ఎమ్మెల్యే చేతన్ సింగ్ జౌరామాజ్రా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.



బీజేపీ వర్సెస్ ఇండియా కూటమి

ఢిల్లీలో హెూరా హెూరీ ర్యాలీలు

ఢిల్లీలో అధికార బీజేపీ, ప్రతిపక్ష ఇండియా కూటమి ఆదివారం వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించనున్నాయి. ఓటర్ల సవరణ జాబితాలో అక్రమాలు జరిగాయంటూ ఇండియా కూటమి, 1984లో జరిగిన సిక్కుల ఊచకోతకు వ్యతిరేకంగా బీజేపీ ర్యాలీలు చేపట్టనున్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో అక్రమాలు జరిగాయని, అందుకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఉదయం 11 గంటలకు ఇండియా కూటమి ఎంపీలు కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వద్ద సమావేశమయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు సెంట్రల్ ఢిల్లీలోని మింటో రోడ్ కనౌట్ ప్లేస్ నుంచి ర్యాలీగా వెళ్లనున్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తేజస్వీ యాదవ్, అఖిలేశ్ యాదవ్ తదితరులు పాల్గొననున్నారు. ఇండియా కూటమి చేపట్టిన 'చలో ఢిల్లీ' ర్యాలీ రామ్‌లీలా మైదానంలో ముగియనుంది.

అధికార, ప్రతిపక్ష కూటమి నేతల ర్యాలీల నేపథ్యంలో ఢిల్లీలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, సీఆర్‌పీఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సహా 10 వేల మంది సిబ్బందిని మోహరించారు. రామ్ లీలా మైదానం, మింటో బ్రిడ్జి నుంచి ర్యాలీ మార్గంలో 4 వేల మందికి పైగా భద్రతా సిబ్బందిని నియమించారు. కనౌట్ ప్లేస్, జంతర్ మంతర్, భగవాన్ దాస్ రోడ్, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం కార్యాలయ పరిసరాల్లోనూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెంట్రల్ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దారి మళ్లించారు. వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.మరోవైపు బీజేపీ కూడా పశ్చిమ ఢిల్లీలో ర్యాలీ నిర్వహించనుంది. 1984లో జరిగిన సిక్కుల ఊచకోతకు వ్యతిరేకంగా ర్యాలీ చేపడుతున్నామని పార్టీ తెలిపింది. సిక్కుల ఊచకోత జరిగిన రోజే కాంగ్రెస్ తన ర్యాలీ నిర్వహిస్తోందని బీజేపీ విమర్శించింది. బీజేపీ ర్యాలీ ఉదయం 11.30 గంటలకు హరినగర్ బస్ డిపో నుంచి ప్రారంభమై తిలక్ నగర్ మెట్రో స్టేషన్ వరకు కొనసాగనుంది. కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పురి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా, హెచ్ఎస్ ఫూల్కా, మన్‌జీందర్ సింగ్ సిర్సా, బీజేపీ ఎంపీ బాన్సురీ స్వరాజ్ తదితరులు ర్యాలీలో పాల్గొననున్నారు. అలాగే1984 అల్లర్లలో బాధిత కుటుంబాలు, ప్రాణాలు కోల్పోయిన వారి బంధువులు కూడా ర్యాలీలో పాల్గొననున్నారు.

ఇలాంటి టైమ్‌లో ర్యాలీలా.. వ్యాపారుల ఆందోళన

ర్యాలీల వల్ల తమ వ్యాపారాలకు ఇబ్బందులు ఎదురవుతాయని ఢిల్లీ వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో వ్యాపారం బాగా సాగుతోందని, అలాంటి సమయంలో రోడ్ల మూసివేత, ట్రాఫిక్ రద్దీ వల్ల తమ వ్యాపారం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఆటోమొబైల్ పార్ట్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వినయ్ నారంగ్ మాట్లాడుతూ.. నిరసన తెలిపే హక్కును తాము గౌరవిస్తామని, అయితే ర్యాలీకి ఎంచుకున్న సమయం, ప్రదేశం సరైనవి కావన్నారు. పండుగ సమయంలో ర్యాలీల వల్ల వ్యాపారులు ఇబ్బందులు పడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పది నిముషాల్లో పని ముగించేస్తాం

ఖమేనీకి ట్రంప్ కౌంటర్



ఇరాన్‌లో తమ లక్ష్యం ఇంకా పూర్తికాలేదని, అక్కడ ఇంకా రెండు టార్గెట్లు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తాము అనుకుంటే పది నిమిషాల్లో ఆ పనిని ముగించి వేయగలమని ఆయన పేర్కొన్నారు. తమపై దాడి చేస్తే, తాము కూడా తీవ్రంగా ప్రతిదాడి చేస్తామని ట్రంప్‌ను ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ తాజాగా స్పందించారు. ఫ్లోరిడాలోని తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడారు. 'ఇరాన్‌లోని ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో ఉన్న పిక్‌యాక్స్ పర్వతాన్ని మీరు చూసి ఉంటారు. ఆ పర్వతం గురించి ఇరాన్ పట్టించుకుంటే మంచిది. మేమనుకుంటే క్షణాల్లో ఆ పర్వతాన్ని నాశనం చేయగలం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈవారం ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించే అవకాశం ఉందా అని మీడియా ప్రతినిధులు అడగగా.. అలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. శాంతిఒప్పందంపై ఇరాన్‌తో సంప్రదింపులు సజావుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. అయితే, ఇరాన్‌ను నమ్మలేమని పేర్కొన్నారు. అమెరికాలో ఈనెలలో మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు ముగిసిన తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్ ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇటీవలే ఆయన అలా వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఇరాన్‌పై మరోసారి భీకర దాడి చేస్తాం అని గత వారం ట్రంప్ చెప్పారు. ఈనెల 3న అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై దాడులకు సిద్ధంగా ఉండాలని గల్ఫ్ అరబ్ దేశాలకు అమెరికా స్పష్టం చేసిందని, ఈ విషయాన్ని అధికార వర్గాలు తెలిపాయని ద వాల్ స్ట్రీట్ జర్నల్ గత నెల 28న వెల్లడించింది. తాము కోరుకుంటే ఇరాన్‌పై దాడి చేయగలమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా వ్యాఖ్యానించారు.

మళ్లీ దాడి చేస్తే... తీవ్రంగా ప్రతీకార దాడులు

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ హెచ్చరిక



తమపై మళ్లీ దాడి చేస్తే, తాము కూడా తీవ్రంగా ప్రతీకార దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు ఆ దేశ సాయుధ బలగాలను ఆయన ఆదేశించారు. ఇరాన్ సాయుధ బలగాల ఉన్నతాధికారులతో ఖమేనీ సమావేశం నిర్వహించారు. శత్రువుల నుంచి ఏ రూపంలో ముప్పు వచ్చినా.. భౌగోళిక పరిధిని పట్టించుకోకుండా తీవ్రంగా స్పందించాలని సైనిక కమాండర్లకు ఆయన స్పష్టం చేశారు. ప్రతీకార దాడులకు భౌగోళిక పరిమితులు ఉండకూడదని పేర్కొన్నారు. సమావేశానికి సంబంధించిన వివరాలను అధికారులు ఒక ప్రకటనలో విడుదల చేశారు. తమ శత్రువులు మళ్లీ తమపై సైనిక దాడులకుగానీ, ఉగ్రవాద చర్యలకుగానీ పాల్పడితే వాటికి ఎలా సమాధానం చెప్పాలో ఇరాన్ సాయుధ దళాలు, దేశ ప్రజలే నిర్ణయిస్తారని ఖమేనీ తెలిపారు. శత్రువులు తమపై యుద్ధ నిబంధనలను రుద్దేందుకు అనుమతించబోమని ఖమేనీ స్పష్టం చేశారు. అమెరికా నుంచి దాడులు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో సైన్యం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అమెరికా దాడులను అడ్డుకోవడంతో పాటు శత్రు దేశంపై దాడులు కొనసాగించేందుకు వ్యూహాత్మకంగా, తెలివిగా పోరాడాలని, ఇందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే రక్షణ రంగ సాంకేతికతను అభివృద్ధి చేయాలని, ఎలాంటి దాడులు అయినా ఎదుర్కొనేలా సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఆదేశించారు. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు తొందరపడడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శీఘ్రనట?్యాఖ్యానించిన నేపథ్యంలో ఖమేనీ ఆవిధంగా స్పందించారు. ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు తొందరపడడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతకుముందు వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో మీడియాతో అన్నారు. ఇరాన్‌తో ప్రస్తుత పరిస్థితిని సాధారణ యుద్ధంగా చూడలేమని ఆయన వ్యాఖ్యానించారు. తమ వ్యూహాన్ని కొనసాగించేందుకు అమెరికాకు తగినంత సమయం ఉందని పేర్కొన్నారు. 'చర్చలు జరుగుతున్నాయి. వారు (ఇరాన్) మాట్లాడాలని కోరుకుంటున్నారు. వారు మాట్లాడుతూనే ఉంటారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.


ఉగ్ర గ్రూపులుగా యూకే నేవీ, ఎయిర్‌ఫోర్స్



ఇరాన్ తాజాగా మరో సంచలనానికి తెరతీసింది. యూకే నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లను ఉగ్రవాద గ్రూపులుగా ప్రకటించింది. యూకే నిఘా సంస్థ ఎంఐ6తో కూడా ఇరాన్‌కు ముప్పు ఉందని పేర్కొంది. యూకే ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఫెయిర్‌ఫోర్డ్ స్థావరం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తూ చిక్కిన వ్యక్తులపై ఇటీవల. జాతీయ భద్రతా చట్టం కింద కేసులు పెట్టిన విషయం తెలిసిందే. వారిలో ఒకరు ఇరాన్ నిఘా కార్యకలాపాలకు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే

ప్రకటన చేసిన ఇరాన్

యూకే దళాలను ఉగ్రవాద సంస్థలుగా ఇరాన్ ప్రకటించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గతేడాది కాలంలో బ్రిటన్ తమకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని ఇరాన్ ఈ సందర్భంగా ఆరోపించింది. బ్రిటన్ భూభాగాల మీదుగా ఇరాన్‌పై యూఎస్ దాడులకు అనుమతినిచ్చారని ఆరోపించింది. ప్రత్యేక సైనికదళం ఐఆర్‌జీసీని యూకే జాతీయ భద్రతా ముప్పుగా పేర్కొనడంపై కూడా ఇరాన్ అభ్యంతరం చెప్పింది. ఇరాన్‌పై దాడులకు ఆర్ఏఎఫ్‌కు చెందిన ఫెయిర్‌ఫోర్డ్ స్థావరాన్ని యూఎస్ వినియోగించుకున్న విషయం తెలిసిందే. అయితే, సెప్టెంబర్ 27న ఆ స్థావరం వద్ద కొందరు అనుమానాస్పదంగా సంచరించడం కలకలానికి దారితీసింది. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీని వెనుక ఇరాన్ హస్తం ఉందన్న ఆరోణలు వెల్లువెత్తాయి. అయితే, యూకేలోని ఇరాన్ రాయబారి మాత్రం ఈ ఆరోపణలను కొట్టి పారేశారు.



జపాన్‌లో భారీ భూకంపం

రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతతో నమోదు

జపాన్‌లో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. అమెరికా భూగర్భ సర్వే సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతతో నమోదైంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం సుమారు 7:15 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. జపాన్‌లోని మియే ప్రిఫెక్చర్ పరిధిలో ఉన్న షిమా ప్రాంతానికి దక్షిణ ఆగ్నేయ దిశగా సుమారు 58 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం ప్రభావంతో పలు ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి.(జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఫుకుషిమా ప్రిఫెక్చర్‌లోని కొన్ని ప్రాంతాల్లో జపాన్ ఏడు స్థాయిల భూకంప తీవ్రత ప్రమాణంలో మూడో స్థాయి ప్రకంపనలు నమోదయ్యాయి. అయితే ఈ భూకంపం కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు అధికారిక సమాచారం అందలేదు. అలాగే భూకంపం అనంతరం సునామీ ముప్పు లేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో స్థానికులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. భూకంపానికి సంబంధించిన మరిన్ని వివరాలు, ప్రభావిత ప్రాంతాల పరిస్థితిపై అధికారుల నుంచి పూర్తి సమాచారం వెలువడాల్సి ఉంది. షిమా ప్రాంతానికి సమీపంలో 6.0 తీవ్రతతో భూకంపం సంభవించిన నేపథ్యంలో అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఎలాంటి ప్రాణనష్టం, సునామీ హెచ్చరికలు లేకపోయినప్పటికీ తదుపరి ప్రకంపనలు సంభవించే అవకాశాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

పిలిచిన పేరంటానికి వెల్లువెత్తిన బహుమతులు

తన పెళ్లికి హాజరు కావాలని పరిచయం లేనివారిని ఆన్‌లైన్‌లో ఆహ్వానించిన ఓ చైనా యువకుడికి ఊహించని బహుమతులు వచ్చాయి. అతని పెళ్లికి హాజరైన వారు వివిధ బహుమతులతో పాటు కార్లు కూడా గిఫ్టుగా ఇచ్చారు. వాటిలో ఒక బెంజ్ కారు కూడా ఉంది. తన పెళ్లికి సంబంధించిన కథను ఆన్‌లైన్ వీడియోలో ఆ యువకుడు వివరించాడు. తన చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయాడని, తల్లి మరో వ్యక్తిని వివాహం చేసుకుందని చెప్పాడు. దాంతో తాను, తన అన్న బతుకుదెరువు కోసం ఎన్నో కష్టాలు పడ్డామని తెలిపాడు. 'నేను చాలా కష్టపడి కొంత సొమ్ము దాచి ఉంచాను. నేను ప్రేమించిన అమ్మాయిని వివాహనం చేసుకోవడానికి ఆ సొమ్ము దాచాను. అయితే, మాకు బంధువులు చాలా తక్కువ మంది ఉన్నారు. అంత తక్కువ మంది బంధువులు హాజరైతే మా పెళ్లిలో సందడి ఉండదు. మీరు కూడా రండి' అంటూ అపరిచితులను ఆన్‌లైన్‌లో అతను ఆహ్వానించాడు. అతని వీడియో వైరల్‌గా మారింది. 'నీ పెళ్లికి వస్తున్నాం బ్రో' అంటూ చాలా మంది నెటిజన్లు స్పందించారు. వారంతా ఊరికే అతని వివాహానికి హాజరుకాలేదు. తమ వెంట ఖరీదైన బహుమతులు తీసుకెళ్లారు. కొంతమంది కార్లు తీసుకెళ్లి గిఫ్టుగా ఇచ్చారు. వాటిలో ఒక బెంజ్ కారు కూడా ఉండడం విశేషం. ఎవరో అతిథి ఆ కారు గిఫ్టుగా ఇచ్చాడు. అలాగే, అతని పెళ్లిలో ఉచితంగా వంట చేయడానికి చెఫ్‌లు కూడా హాజరయ్యారు. చాలా మంది అతిథులు క్యాండిల్స్ తెచ్చి అతని ఇంటిని అలంకరించారు. దీంతో అతని పెళ్లి చాలా గ్రాండ్‌గా జరిగింది. జీవితంలో ఒక మరపురాని అనుభూతిని అతనికి మిగిల్చింది



మళ్లీ చరిత్ర సృష్టించిన పీవీ సింధు

జర్మనీ వేదికగా ముగిసిన ప్రతిష్ఠాత్మక హైలో ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన

భారత స్టార్ షట్లర్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు మరోసారి చరిత్ర సృష్టించింది. జర్మనీ వేదికగా ముగిసిన ప్రతిష్ఠాత్మక హైలో ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆమె అద్భుత ప్రదర్శన కనబరిచింది. మహిళల సింగిల్స్ విభాగంలో ఛాంపియన్‌గా నిలిచి సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఆదివారం జరిగిన హైలో ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్ తుదిపోరులో పీవీ సింధు డెన్మార్క్‌కు చెందిన లైన్ జార్స్‌ఫెల్డ్‌ను 21-12, 21-14 తేడాతో చిత్తుగా ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. ఈ టోర్నీ చరిత్రలో పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో భారత ఆటగాళ్లు గతంలో టైటిల్స్ సాధించినప్పటికీ.. మహిళల సింగిల్స్ ట్రోఫీని గెలుచుకోవడం మాత్రం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళా షట్లర్‌గా సింధు అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఫైనల్ పోరులో సింధు తనదైన దూకుడును ప్రదర్శించింది. అద్భుతమైన స్మాష్‌లతో ప్రత్యర్థికి ఎక్కడా అవకాశం ఇవ్వకుండా సింధు విజయం సాధించింది. గత కొంతకాలంగా ఫామ్ కోసం శ్రమిస్తున్న ఈ తెలుగు తేజం, ఈ విజయంతో మళ్లీ తన సత్తా ఏంటో నిరూపించుకుంది. సింధు సాధించిన ఈ చరిత్రాత్మక విజయంపై ప్రశంసల జల్లు కురుస్తోంది. దేశానికి మరోసారి వన్నె తెచ్చిన సింధు భవిష్యత్తు టోర్నీల్లోనూ ఇదే జోరు కొనసాగించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

ఆడతాడా.. ఆడిస్తాడా!

భారత లెజెండరీ ధనాధన్ ధోనీ క్రీడా భవితపై చర్చ



భారత క్రికెట్ దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ భవిష్యత్తుపై మరోసారి చర్చ మొదలైంది. ఐపీఎల్ 2027లో ధోనీ ఆటగాడిగా కొనసాగుతాడా? లేక కోచింగ్ బాధ్యతలు నిర్వహిస్తాడా? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఆసక్తి రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు సుబ్రమణ్యం బద్రీనాథ్ ఆసక్తికరమైన అంచనా వేశాడు. సీఎస్కే జట్టుకు ధోనీ బ్యాటింగ్ కోచ్‌తో పాటు మెంటార్‌గా వ్యవహరించే అవకాశం ఉందని బద్రీనాథ్ అభిప్రాయపడ్డాడు. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆరు సంవత్సరాల పాటు ప్రాతినిధ్యం వహించిన బద్రీనాథ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ధోనీ భవిష్యత్తు గురించి మాట్లాడాడు. సీఎస్కే కోచింగ్ బృందంలో ముగ్గురు అసిస్టెంట్ కోచ్‌లు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా బ్యాటింగ్ కోచ్‌ను నియమించలేదన్నాడు. ఈ నేపథ్యంలో ధోనీనే బ్యాటింగ్ కోచ్, మెంటార్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని తనకు అనిపిస్తోందని చెప్పాడు. ఐపీఎల్ 2027 కోసం చెన్నై సూపర్ కింగ్స్ తన కోచింగ్ విభాగంలో మార్పులు చేసింది. జహీర్ ఖాన్‌ను హెడ్ కోచ్‌గా నియమించింది. మోహిత్ శర్మ, గారెత్ బ్యాటీ, ఆల్బీ మోర్కెల్‌లకు కోచింగ్ బృందంలో బాధ్యతలు అప్పగించింది. అయితే ఈ జాబితాలో ప్రత్యేక బ్యాటింగ్ కోచ్ పేరు లేదు. ఐపీఎల్ 2026లో ధోనీ అభిమానులకు నిరాశే ఎదురైంది. గాయం కారణంగా ధోనీ గత సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ 2027లో ధోనీ మైదానంలోకి దిగుతాడా? లేదా మెంటార్‌గా జట్టుకు సేవలు అందిస్తాడా? అనేది ఇంకా స్పష్టత రాలేదు.

అయ్యర్ అద్భుతమైన ఇన్నింగ్స్



హామిల్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో టీ20లో భారత్ ఓడినప్పటికీ.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. కేవలం 19 పరుగులకే ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ వికెట్లను కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు.వన్‌డౌన్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో అయ్యర్ కేవలం 22 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత బంతికి అయ్యర్(50) ఔటై పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో శ్రేయస్ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. న్యూజిలాండ్‌పై టీ20ల్లోఅత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన భారత కెప్టెన్‌గా అయ్యర్ కొత్త రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు భారత మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేరిట ఉండేది. గతంలో కివీస్‌పై రాయ్‌పూర్‌లో సూర్య 23 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. తాజాగా సూర్య ఆల్‌టైమ్ రికార్డును శ్రేయస్ బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయస్‌తో పాటు ఇషాన్ కిషన్(61) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు 93 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. న్యూజిలాండ్ గడ్డపై ఆ జట్టుపైనే మూడో వికెట్‌కు టీమిండియాకు ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం.

వెంటాడుతున్న గాయం... కివీస్‌తో అనధికార మ్యాచ్‌కు పంత్ దూరం!



భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ న్యూజిలాండ్‌తో జరిగే అనధికారిక టెస్ట్‌లో ఆడనున్నాడని కొన్ని రోజుల క్రితం వార్తలు వచ్చాయి. అయితే అతడి రీఎంట్రీలో తాజాగా బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. మరోసారి గాయం రూపంలో పంత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. న్యూజిలాండ్ 'ఎ' జట్టుతో జరగనున్న మూడో, ఆఖరి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌కు అతడు దూరమయ్యే అవకాశం ఉందని సమాచారం. ఇటీవల ఇరాని కప్ మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా తరఫున ఆడుతున్న సమయంలో పంత్ ఎడమ వైపు కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో కోలుకుంటున్నప్పటికీ, నవంబర్ 7 నుంచి లింకన్ వేదికగా ప్రారంభంకానున్న న్యూజిలాండ్‌తో జరిగే అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అతడు ఆడే అవకాశం లేదని ఓ స్పోర్ట్స్ మీడియా తన నివేదికలో పేర్కొంది. ఈ పర్యటనలోని తొలి రెండు అనధికారిక టెస్టులకు పంత్ ఇప్పటికే దూరమవ్వగా, అతడి స్థానంలో జార్ఖండ్ వికెట్ కీపర్ కుమార్ కుషాగ్రాను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. షార్డా కేర్ హెల్త్‌సిటీ ఆర్థోపెడిక్స్ డైరెక్టర్ డాక్టర్ పుష్కర్ చావ్రా తెలిపిన వివరాల ప్రకారం.. ఎడమ వైపు కండరాల ఒత్తిడి అనేది శరీర ఎడమ వైపు భాగంలోని కండరాలకు తగిలే గాయం. ముఖ్యంగా పక్కవరుసల మధ్య ఉండే అంతర కండరాలు లేదా ఉదర భాగానికి చెందిన వక్ర కండరాలు దీనివల్ల దెబ్బతింటాయి. క్రికెటర్లు బ్యాటింగ్ చేసేటప్పుడు, వికెట్ కీపింగ్, రన్నింగ్ లేదా బంతులు విసిరే సమయంలో శరీరాన్ని విపరీతంగా తిప్పాల్సి వస్తుంది. ఈ క్రమంలో కండరాలు అతిగా సాగడం లేదా చిట్లిపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఈ గాయం నుంచి కోలుకునే సమయం పూర్తిగా దాని తీవ్రత, ఆటగాడి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. పంత్ త్వరగా కోలుకుని తిరిగి మైదానంలోకి దిగాలని అభిమానులు ఆశిస్తున్నారు.



ఆఖరి ఆట కివీస్‌ది... సిరీస్ మాత్రం భారత్‌ది!

హామిల్టన్ వేదికగా భారత్‌తో జరిగిన ఆఖరి టీ20లో 7 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. దీంతో భారత్ 3-2 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 18 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. టిమ్ సీఫర్ట్ 93 పరుగులతో కివీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిగిలిన బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్ 65, డారిల్ మిచెల్ 29 పరుగులతో రాణించారు. టీమిండియా బౌలర్లలో అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, నితీశ్ కుమార్ రెడ్డి తలో వికెట్ సాధించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ కు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ స్వల్ప పరుగులకే ఔటయ్యారు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న భారత్‌ను ఇషాన్ కిషన్, కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు 93 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇషాన్ 61, శ్రేయస్ అయ్యర్ 50 పరుగులతో టీమిండియాను ఆదుకున్నారు. చివర్లో నమన్ ధిర్(33), నితీశ్ కుమార్ రెడ్డి(29) వేగంగా ఆడటంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసింది. చివరి టీ20లో ఓడినప్పటికీ భారత్ 3-2 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.

చైతన్య రథం
సినిమా
సోమవారం 2 నవంబరు 2026
X

లేటయినా లేటెస్ట్‌గా ఆదర్శం



విక్టరీ వెంకటేష్ హీరోగా శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కించిన లేటెస్ట్ సినిమానే ఆదర్శ కుటుంబం. కాస్త ఆలస్యం అయినప్పటికీ మేకర్స్ మాత్రం ఆడియెన్స్ కి సాలిడ్ ఎంటర్టైనర్ ని అందించారు. ఇక వీకెండ్ లో ఈ సినిమా మాత్రం స్ట్రాంగ్ బుకింగ్స్ తో అదరగొడుతుంది అని చెప్పవచ్చు. రిలీజ్ అయ్యిన రోజు నుంచి నేడు ఆదివారం వరకు షోస్ తాలూకా బుకింగ్స్ ఎక్కడా డ్రాప్ అవ్వకుండా నిలకడను ఈ సినిమా కనబరుస్తూ ఉండడం విశేషం.

ఈ ఆదివారం సాయంత్రం బుకింగ్స్ కూడా బుక్ మై షోలో 10 వేలకి పైగా టికెట్ సేల్స్ గంటకి జరుగుతున్నాయి. దీనితో ఈ ఆదివారం కూడా మంచి వసూళ్లు ఈ సినిమా అందుకోవడం గ్యారెంటీ అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించగా సత్య, నారా రోహిత్, నివేతా పేతురాజ్, సత్య, నాజర్, ఉదయ్ బిర్ సందు తదితరులు నటించారు. అలాగే హారికా హాసిని ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహించారు.

కృష్ణుడిగా రామ్ చరణ్..!

వైరల్‌గా మారిన ప్రీలుక్స్ పోస్టర్






ఇప్పుడు టాలీవుడ్ నుంచి ప్రచార తెరపైకి వచ్చిన క్రేజీ ప్రాజెక్ట్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ చేయనున్న 17వ ప్రాజెక్ట్ కోసమే అంతా ఆసక్తికర డిస్కషన్‌గా మారింది. సెన్సేషనల్ దర్శకుడు సుకుమార్ చేస్తున్న ఈ బిగ్ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ప్రీ లుక్ పోస్టర్ ఇప్పుడు అనేక రీతుల్లో వైరల్‌గా మారింది. వీటి అన్నిటి కంటే ఈ సినిమాలో రామ్ చరణ్ భగవాన్ కృష్ణునిగా కనిపించనున్నట్టు ఫ్యాన్స్ ఇప్పుడు ఫిక్స్ అయ్యారు. అయితే నెమలి పింఛం, నీలి రంగు బ్యాక్ డ్రాప్ ఇవన్నీ చూసి ఆ లింక్ ఉంది అనుకోవచ్చు కానీ.. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ అంశం మేకర్స్ ఈ సినిమా అనౌన్స్ చేసినప్పుడు రెండు గుర్రాలని కూడా హైలైట్ చేశారు. సో రెండూ అంశాలు పూర్తి భిన్నంగా కనిపిస్తున్నాయి. కృష్ణునికి గుర్రాలకి నడుమ అంత దగ్గర సంబంధం ఉన్న దాఖలాలు కూడా పెద్దగా లేవు. సో సినిమాలో రామ్ చరణ్ రోల్ ఏంటి అనేది ప్రస్తుతానికి ఇంకా సస్పెన్స్‌గానే మిగిలింది. సుకుమార్ ఈసారి ఎలాంటి అటెంప్ట్‌ని తీసుకొస్తున్నారో కూడా మరింత ఆసక్తిగా మారింది.



బాక్సాఫీస్ వద్ద ఢోకాలేని చిత్రం రామాయణ

భారీ అంచనాల నడుమ విడుదల కానున్న 'రామాయణ' చిత్రంపై విదేశీ స్క్రీనింగ్స్ తర్వాత మిశ్రమ స్పందనలు వెలువడుతున్నాయి. సోషల్ మీడియాలో వస్తున్న ఎర్లీ రివ్యూస్ ప్రకారం.. వాల్మీకి రామాయణానికి కట్టుబడి ఈ కథను తెరకెక్కించడం, విజువల్స్, ప్రొడక్షన్ వాల్యూస్, రావణుడిగా యష్ నటన, సంగీతం వంటివి చిత్రానికి ప్రధాన బలాలుగా నిలిచాయట. అయితే పాత్రలలో ఎమోషనల్ బాండింగ్ లోపించడం, కొన్ని చోట్ల సాగదీతగా అనిపించడం సీజీఐ జంతువుల సన్నివేశాలు కృత్రిమంగా ఉండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ భారతీయ బాక్సాఫీస్ వద్ద ఈ ప్రభావం పెద్దగా ఉండదని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ విషయంలో అభిమానులకు ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని ఈ రివ్యూలు చెబుతున్నాయి. భారతదేశంలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ రూ.30 కోట్ల మార్కును దాటగా, ఇంకా అనేక ప్రాంతాల్లో బుకింగ్స్ ఓపెన్ కావాల్సి ఉంది. 'ఆదిపురుష్'లా కాకుండా మూలకథకు కట్టుబడి ప్రామాణికంగా తెరకెక్కించడంతో రణ్‌బీర్ కపూర్ అభిమానులు ఈ సినిమా భారీ బ్లాక్‌బస్టర్ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. విడుదల తర్వాత రోజువారీ వసూళ్లే ఈ చిత్రం ఫైనల్ రిజల్ట్‌ను తేల్చనున్నాయి.



ఇంట్రెస్టింగ్ రూమర్స్!

ఆడియెన్స్ కోసం నిడివి పెంచే ప్రయత్నాలు

లేటెస్ట్‌గా కోలీవుడ్ నుంచి వచ్చి సెన్సేషనల్ హిట్ కొట్టిన చిత్రమే 'జైలర్ 2'. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కలయికలో చేసిన ఈ సినిమా భారీ హిట్ అయ్యి రజినీకాంత్ కెరీర్ లోనే కాకుండా కోలీవుడ్ లోనే రికార్డు గ్రాసర్‌గా నిలిచే దిశగా దూసుకెళ్తుంది. అయితే థియేటర్స్‌లో ఈ సినిమా రిలీజ్ కాక ముందే 100 నిమిషాల మేర ఫుటేజ్ ని మేకర్స్ కట్ చేసిన వార్తలు ఫ్యాన్స్ ని డిజప్పాయింట్ చేసాయి.పోనీ రిలీజ్ తర్వాత అయినా మళ్ళీ ఫుటేజ్ ని యాడ్ చేయాలనే డిమాండ్ కూడా పెరిగింది. అయితే వీటికి మించి ఎక్కువ పాజిబిలిటీ ఉన్న మార్గం ఓటిటి. ఇప్పుడు దీనిపైనే ఇంట్రెస్టింగ్ రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాని కూడా ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.అయితే ఇందులో అదనంగా 20 నుంచి 30 నిమిషాల ఫుటేజ్ తో వచ్చేలా ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నట్టు కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇది గనుక నిజం అయితే మాత్రం ఫ్యాన్స్ కి మూవీ లవర్స్ కి పండగే అని చెప్పవచ్చు. సో దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందించగా సన్ పిక్చర్స్ నిర్మాణం వహించారు.